

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలి

- సుందరయ్య పార్క్ వద్ద జరిగిన ప్రదర్శనలో ప్రజా సంఘాల నాయకుల పిలుపు ▸ వివరాలు మెయిన్‌లో..



ఓయూ కళాశాలలకే హాస్టల్స్ నిర్వహణ బాధ్యతలు

- ప్రిన్సిపాళ్లకు పెనుభారంగా నిర్వహణ

▸ వివరాలు 4 లో...



ప్రచార హోరు.. ఇక జోరు..!

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటి
- ఆత్మీయ సమ్మేళనాలు, సమావేశాలు
- పాదయాత్రలు, ర్యాలీలు
- రేపటి నుంచే నామినేషన్లు
- ఆ తర్వాత సీరియస్‌గా ప్రజల్లోకి..
- ఇంకా ఖరారు కాని బీజేపీ అభ్యర్థులు

రేపటి నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. పోలింగ్‌కు 28 రోజుల సమయం ఉంది. ప్రధాన పార్టీలు అత్యంత ప్రతిష్టా త్మకంగా భావిస్తున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. వీలైనంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్లేందుకు పార్టీలు, అభ్యర్థులు వ్యూహ రచన చేస్తున్నారు. ఇప్పటికే ఖరారైన అభ్యర్థుల్లో కొందరు పాదయాత్రలు చేస్తుండగా, ఇంకొందరు ఆత్మీయ సమావేశాల్లో పాల్గొంటూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల షెడ్యూల్ విడుదలై 15 రోజులకు పైగా కావడం. సమయం దగ్గ రపడుతుండటంతో ప్రచారపర్వం హోరెత్తించేందుకు ఆయా పార్టీల నాయకులు రంగం సిద్ధం చేస్తున్నారు. దసరా పండగ కూడా ముగియడంతో సీరియస్‌గా ప్రజల్లోకి వెళ్లాలని అభ్యర్థులు భావిస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రకటించారు. కుత్బులాపూర్ నియోజకవర్గానికే మాత్రమే బీజేపీ అభ్యర్థిని ప్రకటించగా.. మిగతా ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్, కూకట్‌పల్లి అభ్యర్థులు మరో రెండు రోజుల్లో ▸ మిగతా 4 లో...

విస్తృతంగా తనిఖీలు

- నగదు, ఆభరణాలపై ప్రత్యేక నిఘా
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు
- నగదుతోపాటు విలువైన ఆభరణాలు స్వాధీనం
- సరైన ధ్రువపత్రాలు చూపిస్తే రిటర్న్


ఫైల్ ఫోటో

నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం నగదు, ఆభరణాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రూ.10 లక్షల కంటే నగదుతో పట్టుబడితే జిల్లా గ్రీవెన్స్ కమిటీకి, అంతకంటే ఎక్కువ నగదుతో పట్టుబడితే ఐటీ అధికారులకు అప్పగించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా విస్రృతంగా తనిఖీలు చేపడుతున్నారు. దాదాపు 10 వరకు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి జల్లెడ పట్టి మరీ తనిఖీలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అధికారులు, పోలీసులు వాహనాలు, తదితరాలు తనిఖీలు చేపట్టడం, ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తగా నగదును, ఆర్టికల్స్ తీసుకెళ్లేటప్పుడు సరైన రసీదులు, ధవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని, తనిఖీల సందర్భంలో వాటిని చూపెట్టాలని ఇప్పటికే ప్రచారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు రూ.17,64,10,901 (పదిహేడు కోట్ల అరవై నాలుగు లక్షల పది వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు) నగదు, రూ.24,66,92,170 (ఇరవై నాలుగు కోట్ల అరవై ఆరు లక్షల తొంభై రెండు వేల ఒక్క వంద డెబ్బై రూపాయల) విలువ గల ఆభరణాలు, 84,445 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ వారు 508 కేసులు నమోదు చేసి 262 మందిని అరెస్టు చేశారు.

జప్తు చేసిన నగదు, ఆర్టికల్స్ అప్పీల్‌పై ప్రతి రోజూ విచారణ

జిల్లా గ్రీవెన్స్ కమిటీ సెల్ ఆధ్వర్యంలో జప్తు చేసిన నగదు, ఆర్టికల్స్ అప్పీల్‌పై ప్రతి రోజూ విచారణ నిర్వహణ నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న రూ.4,20,90,417 నగదును తిరిగి అప్పగించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలను పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబంధించి రూ.4,20,90,417 ▸ మిగతా 11 లో

ఇజ్రాయిల్ ఏకపక్ష దాడిని ఆపాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలని, భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలని భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని ఎస్వీకే వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ ఎక్కడ చూసినా శవాల గుట్టలు, పసిపిల్లల అక్రందనలతో గాజా ప్రాంతమంతా చాలా రోధనగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 75 ఏండ్లుగా పాలస్తీనా భూభాగాన్ని అక్రమించుకుంటూ.. ఈ యుద్ధం ద్వారా ప్రపంచ పటం నుంచి పాలస్తీనా ఉనికి లెకుండా చేయాలని, ఆ దేశ ప్రజలందరిని శరణార్థులుగా మార్చేసి ▸ మిగతా 11 లో

రేపటి నుంచి నామినేషన్లు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజవర్గాల్లోనూ ఏర్పాట్లు పూర్తి
- ఈ నెల10వ తేదీ వరకు స్వీకరణ


కీసర ఆర్డీఓ ఆఫీసు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నామినేషన్ల స్వీకరణకు సమయం దగ్గర పడుతుండటంతో జిల్లా అధికార యంత్రాంగం ఆ దిశగా ఏర్పాట్లను పూర్తి చేసింది. రేపటి నుంచి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది. ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో ర్యాలీలకు 48 గంటల ముందే అనుమతులు తీసుకోవాలనే నిబంధన ఉంది. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా రేపటి నుంచి నామినేషన్ల దాఖలు మొదలు కానున్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద ఎలాంటి అంవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు, ఇతర సదుపాయాలను కల్పించేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్ఓ కార్యాలయాల వద్ద పోలీస్ నోడల్ అధికారి అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. సీసీ టీవీలు, వీడియోగ్రఫీ, గోడ గడియారాలు వంటివి ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు నియోజకవర్గాల్లోనూ శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఐదు నియోజకవర్గాల్లోనూ నామినేషన్లను స్వీకరించడానికి అంతా రెడీ అయ్యింది. నామినేషన్లకు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా పాటించేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఇప్పటికే సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థితోపాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్ళేందుకు అనుమతి ఉంటుంది. వాహనాలను నామినేషన్ వేసే కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో ఉంచాల్సి ఉంటుంది. జిల్లాలో ఎన్ని కల నామినేషన్ మొదలుకుని ఓటింగ్, కౌంటిం గ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ▸ మిగతా 11 లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటా

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవ తెలంగాణ-అంబర్‌పేట:

మెకానిక్ కార్మికుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మరోసారి ఆదరిస్తే వారి కోసం నిరంతరం కృషి చేస్తానన మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా మెరుగైన పాలన అందిస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం అంబర్‌పేట ఎస్ ఆర్‌జి ఫంక్షన్ హాల్‌లో మెకానిక్ కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా సీఎం కేసీఆర్ బడుగు, బల హీనవర్గాల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం పథకాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అఫ్లోజ్ పటేల్ మెకానిక్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

మాలలకు రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హలో మాల- చలో బస్తి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర మాలపోరాట సమితి ఆధ్వర్యంలో గోషా మహల్ నియోజకవర్గం ఫూల్‌బాగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య మాట్లాడుతూ.. మాలలను అణిచివేసే ధోరణితో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అంటున్నా రాజకీయ పార్టీల వైఖరిని తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక జనాభా కలిగిన మాలలకు ప్రభుత్వ పథకాల అమలులోను రాజకీయంగా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంబంధం లేని ఉష మెహెరా కమిషన్‌ను వెంటనే బుట్ట దాఖలు చేయాలని మాల సామాజిక వర్గం డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నుంచి ఎస్సీ కులాల జనాభా లెక్కలపై సర్వే నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల జీవన పరిస్థితులపై అధ్యాయం చేయడానికి ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మాల జనాభా ఉన్న నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు 10 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. భాగ్యరెడ్డి వర్మ, ఈశ్వరి బాయి, గద్దర్, పివి రావు గార్ల విగ్రహాలను ట్యాంక్ బండ్ పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేయనున్న మహిళ రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ మహిళల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర మాలపోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మాలల అలైబలై కార్యక్రమానికి పెద్ద ఎత్తున రాష్ట్రంలోని మాలలు, మాల మేధావులు మాల విద్యార్థులు అడ్వకేట్లు, కళాకారులు, మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. త్వరలో వేదికను ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సర్వయ్య, తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి వైస్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, బల వంత్ రావు,కరణం కిషన్, మన్నే రంగ, రఘు రాం, అంజలి, మారుతీమరియు గన్ ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా ,పి సురేష్, లక్ష్మీనారాయణ, బాబు, లక్ష్మణ్, శిరీష్, ఉమేష్, విగ్నేష్‌తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడించడానికి
'నిరుద్యోగ యువత సిద్ధం కావాలి'

- విద్యార్థి, నిరుద్యోగులను విస్మరించి, మోసం చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడిద్దాం
- ఓట్లు అడిగే బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించాలి
- బీఆర్‌ఎస్ విద్యారంగ వైఫల్యాలపై ఏఐఎస్‌ఎఫ్ చార్జ్ షీట్
- ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, నిరుద్యోగ యువతను విస్మరించిందని, గత 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్‌ను ఓడించడానికి విద్యార్థులు, నిరుద్యోగ యువత సిద్ధం కావాలని, నియోజకవర్గంలో ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రశ్నించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్‌లు సూచించారు. 'విద్యార్థి, నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీని ఓడిద్దాం' అనే అంశంపై పిలుపునిస్తూ, బీఆర్ఎస్ విద్యారంగ వైఫల్యాలపై బుధవారం హిమాయత్ నగర్, మఖ్దుం భవన్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో ఛార్జ్‌షీట్ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించి, తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని, నిరుద్యోగుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, కెసిఆర్ కుటుంబ, అరాచక పాలన కొనసాగుతోందని విమర్శించారు. విద్యార్థి, యువకుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో విద్యార్థి, యువకుల హక్కులను, కెసిఆర్ పూర్తిగా తుంగలో తొక్కారని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు కాలేదని, ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసి, ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చారని ఆరోపించారు. లక్ష ఉద్యోగాల హామీ గాలికొదిలేసి, ప్రశ్నాపత్రాల లీకేజీలతో, నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారని, బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థి, యువకుల సంక్షేమ ఉసేలేదని, విద్యార్థి, నిరుద్యోగ యువత జీవితాలతో చెలగటం ఆడిన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఓటమే లక్ష్యంగా విద్యార్థి లోకాన్ని, వారి తల్లితండ్రులను ఏకం చేస్తామని, ఛార్జ్ షీట్ కరపత్రాలను ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువత వద్దకు తీసుకెళ్తామని, ఓట్ల కోసం ఇంటింటికి వచ్చే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రఘురాం, నాగజ్యోతి, రెహమాన్, గ్యార క్రాంతి, గ్యార నరేష్, బరిగెల వెంకటేష్, రాజు, నెల్లి సత్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్ మెట్ డివిజన్‌లోని పాపడ గల్లి, పోచమ్మ బస్తి, అంజయ్య నగర్ తదితర బస్తీలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల్లో మునిగిపోయే నావ బీఆర్ఎస్ పార్టీ అని అందులోకి పోయి ఆగం కావొద్దని నాయకులకు పిలుపునిచ్చారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులను మభ్యపెడుతూ తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు విసుగు చెంది ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులను అంజన్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ పాదయాత్రలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్, కల్పనా యాదవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గాంధీనగర్ డివిజన్ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం నుండి ప్రారంభమై బాపునగర్, వివేక్ నగర్, కాపు వాడ, హనుమాన్ టెంపుల్, లేబర్ ఆఫీస్, సబ్ లోక్ హాస్పిటల్ లేని, ఎస్ఆర్‌టి ,జవహర్ నగర్, అశోక్‌నగర్ సర్కిల్, అశోక్ నగర్ ఎక్స్ రోడ్, జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్, వరకు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షితులవుతున్నారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను కోరుకుంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, మాజీ కార్పొరేటర్ ప్రెసిడెంట్, ముఠా పద్మ నరేష్, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, ముచ్చకృతి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఇసామియ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖైరతాబాద్ జోన్ డిఎంహెచ్ఓ డాక్టర్ పి.శ్రీనివాస్ సందర్శించి ప్రజలకు, చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, షుగర్, థైరాయిడ్ రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక, పి హెచ్ ఎన్ లు రామలక్ష్మి, విజయమ్మ, స్టాఫ్ నర్స్ ఫ్లోరా, ఎల్ టి సునీల్‌లు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

రూ.3,14,000 నగదు సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా బుధవారం రూ. 3,14,000 నగదును సీజ్ చేశారు. ఇప్పటివరకు రూ. 1,96,36,880 నగదును సీజ్ చేశారు. పోలీసుల తనిఖీల్లో బుధవారం రూ. 47,18, 175 సీజ్ చేయగా ఇప్పటివరకు రూ. 44,48, 66,937 నగదును సీజ్ చేశారు. ఇప్పటి వరకు 468 ఎఫ్.ఐ.ఆర్ నమోదుకాగా, 4539 ఆయుధాలను సేకరించారు. 2092 బైండోవర్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు 1129లు, ఎక్సైజ్ శాఖ ద్వారా 480 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా వాహనాలను ఉపయోగించడంతో చార్మినార్ -1, బంజారా హిల్స్,-2లో కేసులు నమోదయ్యాయి.

ఎన్నికల పరిశీలకుల నియామకం

- 3న హైదరాబాద్‌కు రాక

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులను భారత ఎన్నికల సంఘం నియమించిందకు బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ వివిధ రాష్ట్రాల లో పనిచేస్తున్న ఐ.ఆర్.ఎస్ అధికారులను నియమించారు. ఈ క్రమంలో ఈ నెల 3న ఎన్నికల పరిశీలకులు హైదరాబాద్‌కు రానున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

బీఆర్‌ఎస్‌లో చేరిన జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్సీ, కంటోన్మెంట్ బోర్డు సీనియర్ మాజీ ఉపాధ్యక్షుడు కనుకుల జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కనుకుల జనార్దన్ రెడ్డి కార్మిక శాఖ మల్లారెడ్డికి స్వయాన బావ కాగా తాజాగా మంత్రి మల్లారెడ్డితో కలిసి వెళ్లి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీనియర్లకు గుర్తింపు ఇవ్వడం లేదని, గాంధీభవన్ ను టికెట్లు అమ్ముకునే కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పాటు సమీప నియోజకవర్గాల బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. జనార్దన్ రెడ్డితో పాటు పద్మా రెడ్డి, తిరుపతిరడ్డి పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ లో చేరారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- అమీర్‌పేటలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

గడిచిన 10 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తిరిగి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయని, హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం అమీర్ పేట లోని ఎస్ఆర్‌టీ ముస్లీం బస్తీ, బాపూ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. డప్పు చప్పుళ్ళు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. తమకు అన్ని వేళలా అండగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్వచ్ఛందంగా ప్రకటించారు. బాపూ నగర్ వాసులు సంత్ సేవాలాల్ జెండాను మంత్రికి అందజేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో ,సనత్ నగర్ నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. 50 సంవత్సరాలలో జరగని అభివద్ధిని తాము చేశామని తెలిపారు. బాపూ నగర్ లో గతంలో సరైన రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, తాము వచ్చిన తర్వాతనే రోడ్ల నిర్మాణం డ్రయినేజీ లైన్ లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. అదేవిధంగా బాపూనగర్ వాసుల కోరిక మేరకు ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్ వద్ద అవసరమైన స్థలం కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలను ఎప్పటికి మరువలేనన్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలో సుమారు 40 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి అభివద్ధి, ప్రజల సమస్యలను పట్టించుకోని వారు నేడు ఎన్నికలు రావడంతో మళ్ళీ ప్రజల వద్దకు వచ్చి మరోసారి గెలిపించాలని కోరుతున్నారన్నారు. వారిని ప్రజలు నమ్మడం లేదన్నారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్‌ఎస్ డివిజన్ అద్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, బాపు నగర్ బస్తీ అధ్యక్షుడు హరి సింగ్, నాయకులు గోపిలాల్ చౌహాన్, బాసా లక్ష్మి, లలితా చౌహాన్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సురేందర్ సింగ్, సుమిత్ సింగ్, ఉత్తమ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో అజారుద్దీన్ సమావేశం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ లోని మహమూద్ ఫంక్షన్ హాల్‌కు కాంగ్రెస్ జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి అజారుద్దీన్‌ను ఆహ్వానించి కార్యకర్తల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రతీ ఓటర్ కు అండగా ఉంటానని,ఇక్కడ ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ విడుదల చేసిన ఆరు పథకాలను నూరు శాతం అమలు పరుస్తామని, కార్యకర్తలకు నాయకులకు ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనేకమంది బీఆర్‌ఎస్ లో ఉన్న ముస్లిం సోదరులు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. సభ అనంతరం రహమత్ నగర్ డివిజన్‌లోని ఎస్‌పీఆర్ హిల్స్‌లో గల పీజేఆర్ టెంపుల్ వద్దకు వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భవాని శంకర్, కే ఉపేందర్ రెడ్డి, మురళి గౌడ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, జాఫర్ ,నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

'నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-ఓయూ

బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేసిన వారిని, అందుకు ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆవరు హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ హత్య రాజకీయాలకు పాల్పడుతున్నదని, మరలా ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు.కాంగ్రెస్ రక్త చరిత్రతో అనునిత్యం రాష్ట్రాన్ని అల్లకల్లోల పరిచి ఆర్థికంగా అస్థిరపరిచి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. దమ్ముంటే విపక్షాలు ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలని సూచించారు. సౌమ్యులు, మదు స్వభావి ఆయన కొత్త ప్రభాకర్ రెడ్డి రెండుసార్లు ఎంపీగా గెలిచి మూడవసారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగితే ఆయన మీద అత్యంత పాశవికంగా జరిగిన దాడి నీచమైనదన్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీస్‌శాఖను కోరారు. దోషులు ఏ స్థాయి వారైనా తీవ్రమైన శిక్ష విధించాలని కోరారు.

ఓయూ కెమిస్ట్రీ విభాగం హెడ్‌గా ప్రో.బి.మనోహర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళశాల కెమిస్ట్రీ విభాగం (రసాయనిక శాస్త్రం) నూతన హెడ్‌గా ప్రో. బి. మనోహార్ నియమి తులయ్యారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రో.మనోహర్ గతంలో మీర్జాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్‌గా, పనిచేశారు.ప్రస్తుతం ఓయూ ఔట అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. గతంలో ఔట ట్రెజరర్ గా, ప్రధాన కార్యదర్శిగా, సేవాలు అందించారు. అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా వారి పక్షన ఉద్యమిస్తున్నారు. విభాగాన్ని అధ్యాపకుల సహాయంతో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పలువురు అధ్యాపకులు,విద్యార్థులు, ఔట సభ్యులు ప్రో.మనోహర్ ను ఘనంగా సన్మానించారు.

సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించే వారికే మద్దతు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బతుకు భారమై బతుకుతున్న మాజీ సర్పంచులను ప్రభుత్వం ఆదుకోవడానికి వారి డిమాండ్లను రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోలో పెట్టాలని మాజీ సర్పంచ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాదాని భుమన్న యాదవ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు దేవయ్యతో కలిసి మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా తమ జీవితాల్లో ఎటువంటి మార్పు లేదన్నారు. కనీస నివాస సదుపాయానికి మాజీ సర్పంచ్ల జీవితాలు దుర్భరంగా ఉన్నాయన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన సర్పంచులకు హెల్త్ కార్డులు,పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 10 వేల పెన్షన్, వైద్య సహాయం, రుణ సౌకర్యం రూ. 10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. అన్ని పార్టీల నాయకులనూ కలిసి వినతి పత్రాన్ని అందజేశామన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉన్న పార్టీకి మద్దతు ఇస్తామని లేని పక్షంలో ఈ నెల 15న శంషాబాద్‌లో చలో హైదరాబాద్ కార్యక్రమన్ని నిర్వహిస్తామని, అన్ని పార్టీలనూ ఆహ్వానిస్తామని తెలిపారు. మచ్చ నారాయణ, సారే రెడ్డి, మల్లారెడ్డి, రఘు,శ్రీనివాస్,రాజిరెడ్డి, రాజేశం, కాంతయ్య, నారాయణ, నంద గౌడ్, స్వామి, మల్లయ్య, వేణు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకుల ప్రచారాలు ప్రయోజనం లేని ప్రచారాలే'

నవతెలంగాణ-ఓయూ



కాంగ్రెస్ నాయకుల ప్రచారాలు ప్రయోజనం లేని ప్రచారాలే అనిబీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు డా.తుంగ బాలు ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల రాహూల్ గాంధీ పాలమూరు పర్యటన మొత్తం నిస్తేజం తప్ప ఉత్తేజం లేకుండా పోయిందన్నారు. 2018లో రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా కూడా గెలవలేకపోయాడని, ఇపుడు కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు గా కొడంగల్ లో ఓడిపోతే ఎలా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అమేథీ నుంచి వయనాడ్ కు మారారని, రేవంత్ కొడంగల్ నుంచి మల్కాజిగిరికి మారారని.. వలస నాయకులుగా కాంగ్రెస్ నేతలు మారారన్నారు. అయితే కేసీఆర్ పాలనలో పాలమూరు ప్రజలు వలసలకు స్వస్తి చెప్పారన్నారు. దొరల తెలంగాణ అని చెప్పే కాంగ్రెసుకు చెప్పేది ఒక్కటేనని.. ముమ్మాటికీ తెలంగాణ ప్రజలందరూ స్వరాష్ట్రంలో దొరలేనని.. దోచుకుని ,దాచుకునే కాంగ్రెస్ కంటే ఆపదలో అక్కున చేర్చుకునే బీఆర్‌ఎస్ కారే మిన్న అని అన్నారు.



రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించడంతో సనత్ నగర్ నియోజకవర్గం, బేగంపేట్ డివిజన్ బీజేపీ కార్యకర్తలు బుధవారం బేగంపేట్ డివిజన్ ఎన్‌బీటీ నగర్, పటిగడ్డ,గౌతం నగర్,వడ్డెర బస్తీ మీదుగా పాదయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఆనంద్(నందు),వీజిలాల్,మితు జైన్,టి. శ్రావణ, మహేష్, మధు, వెంకట్, విజయ్, రేణుక,పద్మ,నగేష్,యాదగిరి,గణేష్, డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

కంటోన్మెంట్‌లో కారుకు ఎదురులేదు

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కారుకు ఎదురు లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ధీమా వ్యక్తం చేశారు. బుధవారం 3వ వార్డులో లాస్యనందిత పాదయాత్ర చేపట్టారు. బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నగేశ్, మాజీ బోర్డు సభ్యు రాలు అనితా ప్రభాకర్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. మడ్ ఫోర్ట్ హట్స్, ఉత్తరయ్య బస్తీ, కంటోన్మెంట్ క్వార్టర్స్, సాయన్న కాలనీ, శ్రీరాం నగర్, అంబేద్కర్ నగర్, గాంధీ నగర్, బేరియస్ లైన్ మీదుగా పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా స్థానికులు లాస్యనందితపై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విజయతిలకం దిద్ది, భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని దీవె నలు అందించారు. డప్పు దరువులు మార్మోగు తుండగా..



జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాల మధ్య పాదయాత్ర సాగింది. పాదయాత్రలో బీఆర్‌ఎస్ నాయకురాలు నివేదిత, పార్టీ నాయకులు అనిల్, పరశురాం, చిన్న, సూరి, శేఖర్, అశోక్, నవీన్, సాదిక్, ప్రకాశ్, శంకర్, మహేశ్, బాలరాజ్, సునీల్, రాకేశ్, గజ్జెల గోపాల్, త్యాగరాజు, సంధ్య, సబిత, స్వప్న, గాయత్రి, కలవ, పోచమ్మ, రేణుక, ఐలమ్మ, ప్రమీల, అంజిబాయి, ఎల్లుబాయితో పాటు ఉద్యమకారులు, యువ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, మహిళా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కార్యాలయం లో బీఆర్‌ఎస్ నాయకుడు జావీద్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ నుంచి ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్ కు చెందిన 10 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

'బడుగు బలహీన వర్గాలకు అధికారమే లక్ష్యం'



నవతెలంగాణ-బంజారా హిల్స్

దేశంలో అత్యధికంగా ఉన్న బడుగు బలహీన వర్గాలను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని అఖిల భారత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు భూపాల్ గౌడ్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడిచినా జనాభాలో 80 శాతానికి పైగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలు పాలింపబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అతి తక్కువ జనాభా కలిగిన సామాజిక వర్గాలు రాజ్యాధి కారాన్ని చేజిక్కించుకొని దేశ సంపదను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలలో చైతన్యం తీసుకువచ్చి ఆయా సామాజిక వర్గాల నుంచి గొప్ప నేతలను తీర్చిదిద్దడం కోసమే పార్టీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో జనాభాకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను బరిలోకి దింపుతున్నట్టు చెప్పారు. రామ్ గోపాల్, జైంత్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓయూ కళాశాలలకే హాస్టల్స్ నిర్వహణ బాధ్యతలు

- ప్రిన్సిపాళ్లకు పెనుభారంగా నిర్వహణ
- పీజీ కోర్సుల్లో పెరుగుతున్న అమ్మాయిల ప్రవేశాల



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 4 సంవత్సరాలుగా పీజీ కోర్సుల్లో చేరే అమ్మాయిల ప్రవేశాలు గణనీయంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విద్యా సంవత్సరం వీరి సంఖ్య ఎకంగా 75 శాతం పెరగటం గమనార్హం. దీనితో వీరికి వసతి గృహాల సౌకర్యాలు కల్పన ఓయూ అధికారులకు కొంత పెనుభారం గా మారింది. దాంతో గతంలో లేడీస్ హాస్టల్ పరిధిలో ఉన్న పలు వసతి గృహాల నిర్వహణ బాధ్యతలను తాజాగా కళాశాల ప్రిన్సిపాల్స్‌కు అప్పగించారు.

– మొదటి సంవత్సరం పీజీ ఆర్ట్స్ కళాశాల, సైన్సు కళాశాల గర్ల్స్‌కు ఓయూలో సెంటినరి వసతి గృహాలు కేటాయించారు.

– సికింద్రాబాద్ పీజీ కళాశాలలో ఉన్న లైబ్రరీని నూతన భవనంలోకి మార్చి లైబ్రరీని కళాశాల అమ్మాయిల వసతి గృహానికి కేటాయించారు.

– కోఠి మహిళ యూనివర్సిటీగా ఏర్పడినా అక్కడ అమ్మాయిలకు ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి ఆదేశానుసారం రెండు సంవత్సరాల వరకు ఓయూలో గల లేడీస్ హాస్టల్ 2వ బ్లాక్ ను వీరికి కేటాయించారు. భవనంతోపాటు వసతి గహం నిర్వహణ కోఠి మహిళ యూనివర్సిటీ వారికే బాధ్యతలు అప్పగించారు.

– సైపబాద్ సైన్స్ కళాశాల అమ్మాయిలకు ఇటీవలే నూతనంగా నిర్మించిన భవనం లోకి అక్కడి అమ్మాయిలకు వసతి గృహానికి కేటాయించారు.

– నిజాం కళాశాల అమ్మాయిలకు గత సంవత్సరం నిజాం కళాశాలలో నూతనంగా వసతి గృహాన్ని కేటాయించారు.

– ఇక నిజాం కళాశాల, సైఫాబాద్ సైన్సు కళాశాల, సికింద్రాబాద్ పీజీ కళశాల అమ్మాయిలకు గతంలో ఓయూలో లేడీస్ హాస్టల్‌లో కేటాయించిన 4వ బ్లాక్ ను ఓయూ టెక్నాలజీ కళాశాల అమ్మాయిలకు కేటాయించారు. దీని నిర్వహణ బాధ్యతలు టెక్నాలజీ కళశాలకే అప్పగించారు.

– ఇక బీఈడీ, నిజాం కళాశాల అబ్బాయిలు ఓయూ పరీక్షల కేంద్రం ఎదుట ఉన్న వసతి గహాములో ఉంటున్నారు. వీరికి తార్నాక లో గల ఇంటర్నేషనల్ హాస్టల్ లోకి మార్చారు.

ప్రిన్సిపాళ్లకు తప్పని ఆర్థిక బాధలు

గతంలో సికింద్రాబాద్, నిజాం, సైఫాబాద్ లాంటి కళాశాలాలకు సంబంధించిన అమ్మాయిల వసతి గృహాలు ఓయూ లేడీస్ హాస్టల్ పరిధిలోనే ఉండేవి. నేడు వీటిని సదరు కళాశాలాల పరిధికి కేటాయించి, వాటి నిర్వహణ బాధ్యతలు కూడా సదరు కళాశాలలకే అప్పగించారు. అయితే ఇప్పటికే ప్రభుత్వం నుంచి 2021, ఆర్థిక సంవత్సరం నుంచి రావాల్సిన స్కాలర్ షిప్స్, మెస్ బకాయిలు పెండింగ్ లో ఉండటంతో అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు, పార్ట్ టైమ్ అధ్యాపకులకు వేతనాలు చెల్లింపు కష్టతరంగా మారడం, ఇప్పటికే అబ్బాయిల వసతి గహాల నిర్వహణతోనే ఇబ్బందులు ఎదుర్కొంటుండడం జరుగుతోంది. ఇలాంటి సమయంలో అమ్మాయిల వసతిగహాలు అక్కడే కేటాయించి నిర్వహణ బాధ్యతలు వారికే ఇవ్వడంతో సదరు ప్రిన్సిపాళ్లు తలలు పట్టుకుంటున్నారు. వర్సిటీ అధికారుల అత్యంత చాకచక్యంగా వసతి గహాల నిర్వహణ బాధ్యతల నుంచి భారం పడకుండా జాగ్రత్తలు పడ్డారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కూల్చివేతకు రంగం సిద్ధం

మరొక వైపు త్వరలోనే ఈ2, బీఈడీ వసతి గహాలు మరమ్మతుల పేరుతో కూల్చి వేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రచార హోరు.. ఇక జోరు..!

(మొదటి పేజి తరువాయి)

ప్రకటించనున్నారు. ఐదు నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీతోపాటు కాంగ్రెస్ అభ్యర్థులు కూడా క్షేత్రస్థాయిలో ప్రచారం మొదలు పెట్టారు. ఈ రెండు పార్టీల నాయకులూ పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, కాలనీ, బస్తీ సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్పొరేటర్లు, డివిజన్, కాలనీల అధ్యక్షులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రచార శైలిపై ఆరా తీస్తున్నారు.

ముందస్తు ఏర్పాట్లు

ప్రచారంలో భాగంగా పాదయాత్రలతో పాటు. అక్కడక్కడా ఏరియా మీటింగ్‌లు నిర్వహించాలని కొందరు అభ్యరులు భావిస్తున్నారు. వేదిక, కుర్చీల ఏర్పాటు, మైకులు తదితర సామగ్రి సమకూర్చేలా సంబంధిత వ్యక్తులతో ముందే మాట్లాడుతున్నారు. ఆర్డర్ ఇచ్చి ప్రచార రథాలూ కొందరు సిద్ధం చేయగా.. మరికొందరు సిద్ధం చేయిస్తున్నారు. పాదయాత్ర నిర్వహించే ప్రాంతాలతోపాటు నిత్యం నియోజకవర్గమంతటా తిరిగేలా ప్లాన్ చేస్తున్నారు. నామినేషన్ల ఘట్టం పూర్తయ్యేలోపు వీలైనన్ని ఎక్కువ ప్రాంతాలను కవర్ చేయాలని కొందరు అభ్యర్థులు భావిస్తున్నారు. కొందరు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు.

ఇంకా ఖరారు కాని బీజేపీ అభ్యర్థులు

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మినహా మిగతా నాలు నియోజకవర్గాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. టికెట్ దక్కిన అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తుండగా, ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. అభ్యర్థిత్వం దక్కుతుందా..? లేదా..? అన్న ఆందోళనతోపాటు.. ప్రత్యర్థులు ప్రజల్లోకి వెళ్తుండటంతో వెనుకబడుతున్నామనే అభిప్రాయం కొందరు వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో బీజేపీ రెండో జాబితా వెలువడుతుందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటు ఉన్నాయి. మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ధీటుగా ఎదుర్కొనే నాయకులను రంగంలోకి దించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

నామినేషన్ల తర్వాత మరింత జోరు..

ఈ నెల 3వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఆ తర్వాత అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ప్రచారాన్ని మరింత హోరెత్తించనున్నారు. ఇప్పటికే అభ్యర్థులు ఆత్మీయ సమావేశాలు, సమావేశాలు, పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించారు. ఇప్పటికే ప్రచారం ప్రారంభమైనా.. నామినేషన్ల అనంతరం పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ప్లాన్ చేసుకుంటున్నారు. తమ తమ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత సీరియస్‌గా ప్రజల్లోకి వెళ్లేందుకు అభ్యర్థులు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.



ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎమ్మెల్యే బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ బుధవారంకార్పొరేటర్ రాజకుమార్ పటేల్‌తో కలిసి యూసఫ్ గూడా డివిజన్ బాలాజీ స్వీట్ హౌస్, కష్ణా నగర్ బస్టాండ్ వద్ద వివిధ వీధుల్లో, లక్ష్మీ నరసింహ నగర్‌లో పాదయాత్ర చేస్తు ఓటర్లను కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు, నియోజకవర్గంలో చేసిన అభివద్ధి పనులకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, పార్టీ డివిజన్ నాయకులు బసవరాజు, వేణుగోపాల్, నాగరాజు, మన్సూర్ ఖాన్, సత్యనారాయణ, పేరుకు రవి, హాజర్, బాబి, కైసర్ జాన్, గీతా గౌడ్, ఉమామహేశ్వరి, మాధవి, స్రవంతి, రత్నకుమారి, కళ్యాణి, అరుణ, అమ్మాజీ, రమాదేవి, రేణుక, నూర్జహాన్, రేష్మ, దుర్గ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

భార్య భర్తల ఐపీ పిటిషన్ దాఖలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఖమ్మం న్యాయస్థానంలో మంగళవారం ఐపీ పిటిషన్ దాఖల చేశారు. విజయవాడకు చెందిన గూదే రాంబాబు –రాధా రాణి దంపతులు ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాలలో నివాసం ఉంటున్నారు. దంపతులిద్దరూ శ్రీ సాయి ఏజెన్సీ, శ్రీ సాయి బాలాజీ ఏజెన్సీ పేరుతో ఎఫ్ఎంసిజి గూడ్స్, కన్స్ట్రక్షన్ బిజినెస్ చేస్తున్నారు. అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి రెండు తెలుగు రాష్ట్రాల్లో 1300 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో వ్యాపారాన్ని ప్రారంభించారు. ఇప్పటికే 161 కేంద్రాలను తెరిచారు. ఖమ్మం గాంధీచౌక్‌లో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 127 మంది వద్ద రూ. 61,75,85,289 అప్పు చేశారు. వ్యాపారాలలో నష్టం వాటిల్లడంతో ఆర్థికంగా నష్టపోయారు. దీంతో 127 మంది ప్రతివాదులపై ఐపి పిటిషన్ దాఖలు చేశారు. ప్రతి వాదులు నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు.

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైతే బీసీనే ముఖ్యమంత్రి అభ్యర్థిగా చేస్తామని ప్రకటించిన సందర్భంగా బుధవారం శ్రీనగర్ కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లారెడ్డి గూడా హనుమాన్ టెంపుల్ నుంచి అమీర్ పెట్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హింసా రాజకీయాలకు బీఆర్ఎస్ వ్యతిరేకం

డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

హింసా రాజకీయాలకు బీఆర్ఎస్ వ్యతిరేకం అనిడిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో బౌద్ధనగర్ డివిజన్ లోని వివిధ కాలనీలు, బస్తీల్లో డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం విస్తతంగా పర్యటించారు. బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజతో కలిసి వారసిగూడ, కౌసర్ మస్జిద్, పుల్లయ్య గల్లి, ఎల్ నారాయణ నగర్, మారుతి స్ట్రీట్, గొల్ల పుల్లయ్య బావి, ప్రాంతాల్లో పాదయాత్రను నిర్వహించి ఓటర్లను కలుస్తూ వారిని పలకరిస్తూ ఓటు వేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు. పద్మారావు గౌడ్‌కు స్థానికులు బ్రహ్మ రథం పట్టి ఘనంగా స్వాగతం పలికడంతో పాటు ఎన్నికల్లో తమ మద్దతును ప్రకటించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న, రాసురి సునీత, బీఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, బీఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కంది నారాయణ, కరాటే రాజు, బౌద్ధనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ. దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తో తనకు సాన్నిహిత్యం ఉందని, ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సౌమ్యులన్నారు. ఆయనకు దాడికి పాల్పడడం శోచనీయమని అన్నారు. హింస ద్వారా బెదిరింపులకు పాల్పడలేరని చెప్పారు. తెలంగాణ ఉద్యమం లో తాము కూడా క్రియాశీలకంగా వ్యవహరించామని, అయితే గాంధేయ మార్గాన్ని వీడలేదని గుర్తు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అన్ని పథకాల అమలు సాఫీగా సాగుతోందని, లబ్ధిదారుల ఎంపికలో కూడా పారదర్శకంగా వ్యవహరిస్తూ దళారీల ప్రమేయాన్ని పూర్తిగా నివారిస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో సికింద్రాబాద్‌ను అగ్ర స్థానంలో నిలుపుతున్నామని పేర్కొన్నారు. తమ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. తమకు భారీ ఆధిక్యతను చేకూర్చాలని, కేసీఆర్‌కు హ్యాట్రిక్ తధ్యమన్నారు.

కృష్ణకు అభినందలు



నవతెలంగాణ-ఓయూ

నగరంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 6వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరుడు కష్ణ ను ప్రజాకవి జయరాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేషనల్ ప్రెసిడెంట్ నల్లా రాధాకృష్ణ, బీఎస్పీ కర్నాటక స్టేట్ ప్రెసిడెంట్ వెంకమ్మ, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గౌతమ్ పాల్గొన్నారు.



కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నాగేష్ నియమితులయ్యారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. కంటోన్మెంట్లో తమకు ప్రత్యర్థులు లేరని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునకు సోపానాలుగా మారుతాయి అని అన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడి హేయమైన చర్య అన్నారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే తన లక్ష్యమని దానికోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం నియోజకవర్గం పరిధికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్ ని వారి నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ కాలనీ లలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని,వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యే కి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చండి



- **మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించండి**
- **ఏంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్**

నవతెలంగాణ-మల్కాజిగిరి

కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చలని అదే సందర్భంలో నియోజకవర్గ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్ అన్నారు. నవంబర్ 2 వ తేదీన ఉదయం 11 గంటలకు లక్ష్మీ సాయి గార్డెన్ పక్కన గ్రౌండ్‌లో జరగబోయే మల్కాజిగిరి నియోజకవర్గ BRS పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి సంబంధించి ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న MLC ప్రభుత్వ విప్, మేడ్చల్ మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు బీఆర్ఎస్, పార్టీ మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, 141గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిలుగా రాబోతున్నారు. కావున మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పాలనలోనే కుల సంఘాలకు ప్రత్యేక గుర్తింపు



- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతు తెలిపిన రాష్ట్రీయ బసవదళ కుత్బుల్లాపూర్ విభాగం**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బుధవారం జీడిమెట్ల గ్రామంలోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద రాష్ట్రీయ బసవదళ సభ్యులు రాష్ట్రీయ బసవదళ కుత్బుల్లాపూర్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ దెంపే కృష్ణ, సయ్యద్ రషీద్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఉంటుందని తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని కులాలకు సమ ప్రాధాన్యతనిస్తూ వారి అభ్యున్నతి కోసం స్థలాల కేటాయింపు, భవన నిర్మాణాలకు తోడ్పాటు అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్, ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. అనంతరం రాష్ట్రీయ బసవదళ అధ్యక్షులు దెంపే కృష్ణ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట నగర్‌లోని వీరశైవ లింగాయత్ బసవేశ్వర మందిరం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేసిన సేవను మర్చిపోలేమని అందుకు కృతజ్ఞత భావంగా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకెనన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, సీనియర్ నాయకులు రషీద్ భాయ్, ఎత్తరి మారయ్య, రాష్ట్రీయ బసవదళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను మ్యానిఫెస్టోలో పెట్టాలి

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు కార్మిక వర్గం సమస్యల గురించి ఎక్కడ ప్రస్తావించడం లేదని కార్మికల హక్కుల గురించి, ఉద్యోగ భద్రత గురించి, మాట్లాడడం లేదని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేస్తారు. బుధవారం మల్కాజిగిరి సీఐటీయూ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల గురించి ఊసేఎత్తని రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఉద్యోగుల సమస్యలు పట్టని బూర్జువా పార్టీలు ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల 73 ఎంప్లాయిమెంట్ షెడ్యూల్ వేతన సవరణ ప్రస్తావనేలేదని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకు కార్మికుల డిమాండ్ చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. కార్మికులు మాత్రం శ్రమదోపిడికి గురవుతున్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వ్యవస్థ గురించి ఎవరికీ పట్టింపు లేదు. కనీస వేతనాల గురించి ప్రస్తావనే లేదు. కోటి మందికి పైగా కార్మికులు, లక్షలాది మంది ఉద్యోగులు ఉన్నప్పటికీ పాలక ప్రతిపక్ష పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో వీరి అంశమే కనబడట్లేదు. ఇప్పటికైనా ఆయా



రాజకీయ పార్టీలు కార్మికుల సమస్యలు గుర్తించి చర్చించి వారి వారి పార్టీల మ్యానిఫెస్టోలో పొందుపరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసే రాజకీయ పార్టీలకే సీఐటీయూ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మల్కాజిగిరి మండల నాయకురాలు మూడవత్ సరోజ సీటీయూఐ సీనియర్ నాయకులు కే .సూర్య కుమార్, ఈ.నర్సింగరావు, జె.బాల నరసింహ, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌వర్ గార్డెన్‌లో బుధవారం జరిగిన కూకట్‌పల్లి డివిజన్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లిలో పుట్టి పెరిగిన నాకు ఇక్కడ స్థానిక ఇబ్బందులపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఒకప్పుడు మంచి నీరు లేక మహిళలు ఎంతో ఇబ్బంది పడే వారని, దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్, బీజేపీ లు ఏ నాడూ నీటి కష్టాలు పట్టించుకోలేదు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికి నీరు ఇచ్చి అపర భగీరథుడుగా మారారని పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకర్గంలో భవిష్యత్ లో నీటి కష్టాలు రాకుండా 9 రిజర్వ్ టాంక్ లు నిర్మించామని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ ద్వారా16 వేల మందికి ఒక్కొక్కరికి 1 లక్ష 116 రూపాయలు అందించామని తెలిపారు.



ఇప్పటికే 60 వేల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేసామని... అర్హత కలిగిన లబ్ధి దారులందరికి తప్పకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని అన్నారు. అలాగే వారు పాలించే రాష్ట్రాల్లో ఎక్కడైనా 4 వేలు ఫించన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే దశాబ్దాలుగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేయలేని ఎన్నో పనులు కేవలం 10 ఏండ్లలో చేసి చూపించమని అన్నారు. అందుకనే మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని అన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలి

- **పగుడాల శిరీష బాబురావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లిలో బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 6వ రోజు కె.పి.హెచ్.బి కాలనీ రోడ్ నెంబర్ 2లో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో న్యూ బాలాజీనగర్ లలో కార్పొరేటర్ ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడా రాజీ పడకుండ



పూర్తి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మరో సారి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆదరించి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, కంచంపల్లీ నాగరాజు, ఏట్టయ్య, డా.వెంకట్ రావు, పాతూరి గోపి, పవన్ కుమర్, లక్ష్మి రాజ్యం, బండి సుధ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బాలానగర్ , శ్రీ శ్రీ నగర్‌లకు చెందిన యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బీర్ల మురళి కృష్ణ యాదవ్ తో పాటు, 50 మంది ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై నియోజకవర్గ అభివృద్ధిలో తాము సైతం భాగస్వామ్యం కావాలని బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టుగా తెలిపారు. ఇందులో సి.నరసింగ్ యాదవ్, ఆర్ .కిష్టయ్య, రిషి యాదవ్, విక్రమ్, భీం రావు తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

నిమ్స్‌లో త్రిపుర గవర్నర్‌కు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిని త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయన్ను డైరెక్టర్ నగరి బీరప్ప కలిసి ఇక్కడ అందుతున్న వైద్య చికిత్సలను వివరించారు. కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్, డాక్టర్ సతీష్ రావు గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేశారు. సాధారణ వైద్య పరీక్షల కోసమే వచ్చారని, ఆయన గతంలో కూడా హాస్పిటల్‌ను సందర్శించి చికిత్స పొందినట్టు వైద్యులు తెలిపారు.

అన్ని మతాల వారిని ఆదరించేది బీఆర్ఎస్



- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్ని మతాల వారిని ఆదరించి సముచిత న్యాయం చేసేది బీఆర్ఎస్ పార్టీ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. బుధవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ ఎన్.ఆర్. ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శాంతి ఆరాధన చర్చ, పాస్టర్ సైమన్ రాజు అధ్వర్యంలో "పీస్ వర్షిప్ చర్చ్ 8వ వార్షికోత్సవ వేడుకల" కు ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని సంస్కృతి, సంప్రదాయాలను, గంగా, జమున, తహేజీబ్ అనే నానుడిని నిజం చేస్తూ బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ అండగా నిలబడుతున్నారన్నారు. నిరుపేదలైన క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ గిఫ్ట్, ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫా, హిందూ మహిళల కోసం బతుకమ్మ చీరల పంపిణీ వంటి బృహత్తర కార్యక్రమాలను అమలుపరచడంతోపాటు సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని ప్రార్థన మందిరాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించిన ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. అనంతరం వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కే తమ పూర్తి మద్దతు ఉంటుందని క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తమ పూర్తి మద్దతును తెలియజేశారు.

అవినీతి పరిపాలనను ప్రజలు అంతమొందించడం ఖాయం



- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ ప్రాంతంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ గెలిపించాలని బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాద యాత్ర నిర్వహిస్తూ, ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించమని ప్రచారం చేశారు. బాలానగర్ డివిజన్‌లో జరిగినటువంటి పాదయాత్రకు సుమారు 1500 మంది స్థానిక ప్రజల పాల్గొని పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ పాదయాత్రలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించి కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తు పైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించమని అభ్యర్థించారు. అంతరం బండి రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పరిపాలనను ప్రజలు పూర్తిగా గమనించారని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తెలంగాణ ప్రజలకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పాదయాత్రలో ఫూల్ బాగ్ కాలనీలో స్థానిక ప్రజలతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను తెలుసుకొని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి సమస్యను పరిష్కరించి తానేంటో నిరూపించుకుంటానని హామీ ఇచ్చారు.

అభివృద్ధి చేశా...ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఐదేండ్ల కాలంలో మల్కాజిగిరి అభివృద్ధి చేశా...మరో మారు తనను ఆశీర్వదించి మల్కాజిగిరి అభివృద్ధి కోసం చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ఆరు గ్యారెంటీలను ప్రజలు అర్థం చేసుకుని కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం పేరిట ప్రతినెల రూ. 2500, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, లేదా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. అదే విధంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలం అందిస్తామని చెప్పారు. ఎన్నికల తరువాత ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ సమస్య పరిష్కరించెలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగం సభ్యులు వెంకటేశ్వర్లు, గణేష్, పోచయ్య గణేష్, రవికుమార్ గుప్త, వాసుదేవ గుప్త, గణేష్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు వినోద యాదవ్, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



జె.కె కాలనీలో కాంగ్రెస్‌లో చేరిక..

వినాయక నగర్ డివిజన్ పరిధిలోని జె.కె కాలనీలో బీఆర్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మేష్ యాదవ్‌తో పాటు భాను ప్రకాష్ యాదవ్, సంపత్ యాదవ్, రాము యాదవ్, టిల్లు యాదవ్, రతిక్, శేఖర్, బబ్లు, నాగరాజు, రమేష్, నవీన్‌లు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు సమక్షంలో తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిట్ల శ్రీనివాస్, సతిష్ కుమార్, ఆగమయ్య, బాల రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రోగుల కోసం ప్రత్యేక ఓపీడీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రఖ్యాత కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ దేబ్రాజ్ షోమ్, డెర్మటాలజిస్ట్ డాక్టర్ రింకీ కపూర్, భారతదేశంలోని పలు నగరాల్లో ఉన్న ఎస్తెటిక్ క్లినిక్స్ సహ వ్యవస్థాపకులు డాక్టర్ రింకీ కపూర్ గత నెల 29వ తేదీ నుంచి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాద్‌లో రోగుల కోసం ప్రత్యేక ఓపీడీ నిర్వహిస్తున్నారు. వివిధ నగరాల్లోని ఎస్తెటిక్ క్లినిక్లలోని కేంద్రాలను సందర్శించే క్యాన్సర్ రోగులపై పైలట్ అధ్యయనం నిర్వహించారు. ఈ అధ్యయనం జర్నల్ ఆఫ్ కాస్మెటిక్ డెర్మటాలజీలో ప్రచురితమైంది. రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న మహిళలు, పురుషుల్లో సైటోటాక్సిక్ కెమోథెరపీ ద్వారా ప్రేరేపించబడిన గ్రేడ్ 1, 2 నిరంతర అలోపేసియా నిర్వహణలో క్యూఆర్ 678 నియో థెరపీ భద్రత, సామర్థ్యాన్ని ఇది రుజువు చేస్తుంది. 'ప్రాణాంతకం కానప్పటికీ, అలోపేసియా రోగులకు కీమోథెరపీ అత్యంత భయానక, నిరాశపరిచే ప్రతికూల ప్రభావాల్లో ఒకటిగా కనిపిస్తుంది. జుట్టు మహిళల్లో శారీరక రూపం, ఆకర్షణ, వ్యక్తిత్వం ప్రత్యేక భాగానికి ప్రధాన సూచిక అని తెలుసుకోవడం, జుట్టు రాలడం స్త్రీత్వం, గుర్తింపు, సొగసు, స్త్రీ రూపాన్ని గ్రహించడం, శరీర ఇమేజ్, ఆత్మగౌరవాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, ఇది స్వీయ నిరాశ, తక్కువ చికిత్స అనంతర సవరణకు దోహదం చేస్తుంది. సీఐఎలో ఎక్కువ భాగం రివర్సిబుల్ అయినప్పటికీ, కొంతమంది రోగులు కీమోథెరపీ పూర్తయిన ఏండ్ల తర్వాత కూడా జుట్టు పెరుగుదల కోల్పోవడం లేదా తగినంత పెరుగుదలను అనుభవిస్తారు. ఇది నిరంతర లేదా దీర్ఘకాలిక అలోపేసియాగా పరిగణించబడుతుంది. క్యాన్సర్ ఉన్నవారికి అలోపేసియా ఒత్తిడికి ప్రధాన వనరు" అని ప్రముఖ కాస్మెటిక్ సర్జన్, ఎస్తెటిక్ క్లినిక్స్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ దేబ్రాజ్ షోమ్ పేర్కొన్నారు. "జుట్టు రాలడం రొమ్ము రాలడం కంటే కఠినమైనదిగా గుర్తించబడింది. కీమోథెరపీ-ప్రేరిత జుట్టు రాలడం వైద్య సంరక్షణ కోరుకునే క్యాన్సర్ రోగుల్లో గణనీయమైన ప్రతికూల ప్రతిచర్య. అలోపేసియా మానసికంగా బాధాకరమైన పరిస్థితి. ఇది నిరాశ, అవమానం, నిరాశ, అపరాధం, నిస్సహాయత, ఆత్మహత్య ఆలోచనలు, భయానికి దోహదం చేస్తుంది. అలోపేసియా ఉన్నవారిలో సుమారు 40శాతం మంది వివాహ సమస్యలను అనుభవిస్తారు, 63శాతం మంది వత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారు. జాగ్రత్తగా మార్గనిర్దేశం చేయడం, దాన్ని ఎదుర్కోవటానికి వ్యూహాలు రోగుల చికిత్సలో భాగంగా ఉండాలి. క్యాన్సర్ చికిత్స కోసం కీమోథెరపీ కారణంగా అలోపేసియా ఉన్న పురుషులు, మహిళలకు క్యూఆర్ 678 మంచి సురక్షితమైన చికిత్స అని ఎస్తెటిక్ క్లినిక్స్ చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ రింకీ కపూర్ చెప్పారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పనిసరి



- **ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ పులి సైదులు**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కన పాటించాలని కుత్బుల్లాపూర్ ఎన్నికల ఆఫీసర్ పులి సైదులు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. దేశంలో స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ఆదేశానుసారం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ... ఎన్నికలు సాగవుగా నిర్వహిచడానికి సహకారిచాలని పులి సైదులు కోరారు. అభ్యర్థి పెట్టిన ఖర్చులను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయలన్నారు. అభ్యర్థి రూ.40 లక్షల ఖర్చుల పరిమితి ఉంటుంది. నామినేషన్ వేసిన ఒక్క రోజు ముందు కొత్త బ్యాంకు ఖాతా తెరవాలి. అభ్యర్థి పెట్టిన ఖర్చులు ఎన్నికల అధికారికి తెలియజేయాలి. అలాగే ఎన్నికల సమయంలో రాలీలు, సభలు, సమావేశాలకు ఎన్నికల అధికారి అనుమతి తీసుకోవాలి. ఈ సమావేశంలో ఎ.నాగమణి, ఈఆర్వో, అందరు ఏఆర్ఓలు , అసిస్టెంట్ ఎకౌంట్ ఆఫీసర్ రాంచందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

జవహర్‌నగర్‌లో గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్టు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్‌లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటర్ సైకిల్‌పై గంజాయి తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్‌కు చెందిన చిట్టి బాబు(32), అర్జున్(35) అక్రమంగా తరలిస్తున్న 300గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి విక్రయిస్తే పీడీ యాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిందితులను పటుకట్టుకున్న ఎస్సైలు లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్‌ను సీఐ సీతారాం అభినందించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల ప్రక్రియపై సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినట్టు తెలిపారు. నామినేషన్లకు సంబంధించి ఆయా పార్టీలు సువిధ యాప్ ద్వారా 48 గంటల ముందుగానే ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో ఏమైనా ఇబ్బందులు ఉంటే రిటర్నింగ్ అధికారి ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుందని వివరించారు. పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనలు, సీ-విజిల్ యాప్ గురించి వివరంగా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా డబ్బులు, మద్యం, ఓటర్లను ప్రభావితం చేసేలా ఉంటే సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతోపాటు అక్కడ ఏమైనా మౌలిక వసతులు, అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఫారం 6, 7, 8కు సంబంధించి వికలాంగులు, 80 ఏండ్లు పైబడి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఇప్పటికే జిల్లాలో ఎంసీసీ, ఎంసీఎంసీ, స్టాటిక్ సర్వేలైన్ టీం, వీడియో సర్వే లైన్ టీం, డిస్ట్రిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అధికారులు విధులు నిర్వహిస్తారని, ఈ విషయంలో వారికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల కేంద్రాలను మార్చిన చోట్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించామని, ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే తెలియజేయాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎన్నికల ఖర్చుల బృందానికి తప్పని సరిగా లెక్కలు చెప్పాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను రాజకీయ పార్టీల నాయకులు తమకు అందజేయాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నామినేషన్ నుంచి మొదలుకుని ఓటింగ్ ప్రక్రియ, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ గురించి పూర్తి వివరాలను వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటికి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎగ్జిట్ పోల్స్ ప్రసారాలు, ప్రచురణలపై నిషేదం

రాష్ట్ర శాసనసభ ఎన్నికల గురించి ఎగ్జిట్ పోల్స్ ప్రసారాలు, ప్రచురణలపై ఎన్నికల సంఘం నిషేదం విధించిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ ప్రభావం ఎన్ని కలపై పడే అవకాశమున్నందున ప్రజా ప్రాతిని ధ్యం చట్టం 1951లోని సెక్షన్ 126 ఏ ప్రకారం ఎలాంటి ఎగ్జిట్ పోల్స్ నిర్వహించరాదని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురణలు, ప్రసారాలు చేయరాదని స్పష్టం చేశారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 7 గంటల నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్‌పై ప్రసారాలు, ప్రచురణల పై నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నా రు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించి న వారిపై చట్టపరంగా రెండేండ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని ఎన్నికల సంఘం పేర్కొందని తెలిపారు.

బీఆర్‌ఎస్‌ను సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



- బీఆర్‌ఎస్ మేడ్చల్ అభ్యర్థి, మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

కేసీఆర్ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి, మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బోడుప్పల్ కార్పొరేషన్ రెండో డివిజన్‌లో జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకే మరోసారి కేసీఆర్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు సీఆర్పీఎఫ్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-జవహర్‌నగర్

సీఆర్పీఎఫ్ విద్యార్థులు జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపల్ డి. అపర్ణ అన్నారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బుధవారం సీఆర్పీఎఫ్ పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో విద్యార్థులు ఫోన్లకే పరిమితమై మానసిక ఒత్తిడికి గురవుతూ చదువును మర్చిపోతున్నారని తెలిపారు. సీఆర్పీఎఫ్ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక ధృడత్వానికి, మానసిన ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మిల్టన్ దత్త, ఆదిత్య, ఆభిరాం, ఐనాకుమారి, రషిక్లను ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్‌గౌడ్, హెచ్‌ఎం ఆశాజికుమారి, ఉపాధ్యాయులు రమణమూర్తి, గోపాలకృష్ణ, వెంకటరాజు, కిషోర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ -ఉప్పల్

హబ్సిగూడ డివిజన్, ఉస్మానియా యూనివర్సిటీలో ఈ1 హాస్టల్‌లో కుక్‌గా పనిచేస్తున్న సుధాకర్ అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో కే.సోమిరెడ్డి, కాలేరు జై నవీన్, కైలాష్ గౌడ్, యాదగిరి, రవీందర్ రెడ్డి, పి.నాగేష్, కాలనీవాసులు కనకరాజు, నరేష్, భూపతి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి బీఎల్‌ఆర్ ట్రస్టు ద్వారా రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు.

బండారికి మద్దతుగా వడ్డెర సంఘం తీర్మానం



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్లికార్జున్‌నగర్‌లోని వడ్డెర సంఘం అధ్యక్షులు వరుసు లింగయ్య, మరో 100 మంది వడ్డెర సంఘం నాయకులు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. వారిని లక్ష్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. వడ్డెర సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో సత్యనారాయణ, శ్రీశైలం, ఖాశీం, రవి, అలివేలు, మహేశ్వరి, నర్సింగ్‌రావు, రాజు, నరహరిచారి, బాలయ్య రామకృష్ణ సునీత, కృష్ణ సుందర్, లక్ష్మమ్మ, శివ, యాదమ్మ, శిరీష, అనూష, నందిని ఉన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్‌రావు, కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, సుందర్, శ్రీనివాస్, రామాంజనేయులు, శ్యామ్ బాలు ఉన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే.. బడుగుల జీవితాల్లో వెలుగులు



నవతెలంగాణ-శామీర్‌పేట

బీఆర్‌ఎస్‌తోనే బడుగుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మండలంలోని పోతారం చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా రూరల్ యూత్ అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, మురళీగౌడ్, ఉడుతల బలరాంగౌడ్, సర్పంచులు జాము రవి, ఇస్తారి, ఎంపీటీసీలు పారుపల్లి నాగరాజు, నాయకులు చిత్తయ్య గౌడ్, గోపాల్, మురళీగౌడ్, రవీందర్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

బండారిని గెలిపించాలని బొంతు శ్రీదేవి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్‌ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ప్రచారం నిర్వహించారు. బుధరవారం చర్లపల్లి డివిజన్ బీఆర్ అంబేద్కర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఆమె వెంట డివిజన్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వట్టికోట ఆళ్వార్ స్వామికి నివాళి



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ రచయిత వట్టికోట ఆళ్వార్ స్వామి 108వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని ఆఫీసులో నివాళులర్పించారు. మొదటగా ఆఫీస్ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, విద్యార్థి నాయకులు సంతోష్ ఆళ్వార్‌స్వామి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. వట్టికోట ఆళ్వార్ స్వామి 1915లో నల్గొండ జిల్లాలో జన్మించారని తెలిపారు. చదువుకోవాలనే కోరికతో ఉపాధ్యాయుడి ఇంట్లో పనివాడిగా చేరి విద్యను అభ్యసించారని పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ భాషలో ప్రావీణ్యం సంపాదించారని గుర్తు చేశారు. యుక్త వయసులోనే గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని చెప్పారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి నాయకుడు సంతోష్, శ్రీనివాసరావు ప్రసంగించారు. కార్యక్రమంలో శోభ, గౌసియా, పీబీ. చారి, బసవపున్నయ్య ఉన్నీకృష్ణన్, ఎన్. శ్రీనివాస్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి సౌభాగ్యలక్ష్మీ పథకం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే మహిళల సంక్షేమానికి సౌభాగ్యలక్ష్మీ పథకం అమలు చేయబోతున్నట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ తెలిపారు. బుధవారం బీఆర్‌ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా చర్లపల్లి డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్ కాలనీలో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కాలనీలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. మహిళల సంక్షేమం కోసం సౌభాగ్యలక్ష్మీ పథకం తెచ్చారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేద మహిళలందరికీ ప్రతి నెలా రూ.3వేలు జీవన భృతి ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఉన్నారు.

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలి

- కాంగ్రెస్ పీర్జాదీగూడ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి

నవతెలంగాణ-బోడుప్పల్



ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కోరారు. బుధవారం పీర్జాదీగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల సంఘం పక్షపాతం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల నియమావళిని రూపొందించిందని పేర్కొన్నారు. కానీ మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడలో మాత్రం బీఆర్‌ఎస్ నాయకులు నిబంధనలు ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మేడిపల్లిలోని కొన్ని త్రి స్టార్ హొటల్స్‌ను బినామిల పేరుతో బుకింగ్ చేసుకోని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అడ్డాగా మార్చు కున్నారని తెలిపారు. కొన్ని కాలనీల్లో మందు, విందూ ఏర్పాటు చేస్తూ మంత్రి కోడలు ప్రీతిరెడ్డితో పాటు, మేయర్, కార్పొరేటర్ అడ్డంగా దొరికారాని తెలిపారు. అయినా అధికారులు కొందరిపైనే కేసులు నమోదు చేసి అసలు వారిని వదిలేశారని చెప్పారు. నిజంగా బీఆర్‌ఎస్ నేతలు ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రలోభాలను అరికట్టాలన్నారు.

మేడ్చల్‌లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- నవంబర్ 3 నుంచి స్వీకరణ
- నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయాలి
- మేడ్చల్ నియోజకర్గ రిటర్నింగ్ అధికారి రాజేష్ కుమార్ గౌడ్





నవతెలంగాణ-కీసర

మేడ్చల్ శాసనసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు కీసర ఆర్‌డీవో కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ నియోజకవర్గం ఎన్నికల అధికారి, కీసర ఆర్‌డీవో రాజేష్ కుమార్ గౌడ్ తెలిపారు. నామినేషన్లను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం దాఖలు చేయాలన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించిచనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు. వాహనాలను వంద మీటర్ల దూరంలో ఉంచాలని ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ యాప్ ద్వారా ఆయా రాజకీయ పార్టీలు వారు నామినేషన్ వేసేందుకు 48 గంటల ముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి అనుమతి ఇవ్వాల్సిందిగా సూచించారు. నామినేషన్ మొదలుకొని ఓటింగ్ ప్రక్రియ, ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఎన్నికలకు అధికారులు సిద్ధం

మేడ్చల్ నియోజకవర్గంలో 5,99,993 మంది ఓటర్లు ఉన్నారని మేడ్చల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రాజేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలో 580 పోలింగ్ స్టేషన్‌లు, 17 మంది ఏఆర్‌ఓ అధికారులు, ఒకరు ఆర్‌ఓ, 54మంది సెక్టర్ ఆఫీసర్స్, 200 మంది ఇతర సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు.

బండారికి మేడ్చల్ న్యాయవాదుల మద్దతు



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కోర్టుల న్యాయవాదులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో బీఆర్‌ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్ హాజరై రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమావేశం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర చాలా కీలకమైందన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక న్యాయవాదుల సంక్షేమం కోసం కేసీఆర్ రూ.100 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. న్యాయవాదులకు అన్నివేళలా అండగా ఉంటున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలన్నారు. అనంతరం నాయ్యవాదులు మాట్లాడుతూ..కారు గుర్తుకు ఓటేసి ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని, మల్కాజిగిరి ఎమ్మెల్యేగా మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ బార్ అధ్యక్షులు యాదగిరిరావు, రవికాంత్,సుధీర్ కుమార్, ఖలీల్‌బాయ్, వైస్ ప్రెసిడెంట్ కిరీటిరెడ్డి, బార్‌స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రెటరీ సునీతా రాజ్, న్యాయవాదులు రవికాంత్, సుధీర్‌కుమార్, లక్ష్మీనరసయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏంసీపీఐయూ అభ్యర్థిగా మార్టిన్

నవతెలంగాణ-బోడుప్పల్



మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏంసీపీఐయూ అభ్యర్థిగా మూడి మార్టిన్‌ను ఆ పార్టీ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ ప్రకటించారు. ఈ మేరకు మార్టిన్‌కు పార్టీ బీ ఫారమ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూర్జువా పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు.

వంగ బుచ్చిరెడ్డి మరణం తీరని లోటు



- మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ బుచ్చిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పోతారం గ్రామానికి చెందిన వంగ బుచ్చిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వజ్రేష్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పోతారంలోని మృతుడికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. కార్యక్రమంలో మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షులు నర్సింహా యాదవ్, ఎంపీటీసీలు హనుమంత్‌రెడ్డి, అఖిలేష్‌రెడ్డి, వెంకటేష్, బస్వారెడ్డి, వేణుగోపాల్ రావు, రవీందర్‌రెడ్డి, నరసింహులు,ఆంజనేయులు, రాజయ్య, భూపాల్‌రెడ్డి, రవీందర్, మల్లారెడ్డి, దామోదర్‌రెడ్డి, బాల నరసింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నర్సింహ్మా



నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ కీసర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడిగా చిన్నిగాని నర్సింహ్మా నియామితులయ్యారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా చైర్మెన్ పత్తికుమార్, మేడ్చల్ నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు కుర్రి మహేష్ కుమార్‌లు నియమకపు పత్రాన్ని అందజేశారు. తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి , కీసర గ్రామశాఖ అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
హైదరాబాద్
HMDA
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR.
O.S.No. 182 of 2023
Between:
Polemoni Venkataiah & another ....Plaintiffs
AND
Bollavaram Harish Reddy ....Defendant
NOTICE
To
Bollavaram Harish Reddy S/o Sarvotham Reddy,age about:56 yrs, Occ:Business,R/o.H.No.12-1-331/56,Dattatreya Colony,Mehdipatnam,Hyderabad.

Take notice that above case has filed Suit for Specific performance of contract of sale and also permanent injunction against the Defendant in the above said Court.Schedule of Property Open Plot bearing House no.5-74 admeasuring 2900 Sqr Yards, situated at Mallareddy Pally Village,H/o.Ippatoor sivar,Nawabpet Mandal,Mahabubnagar District.The case is posted on 16/11/2023 at 10:30 AM for your appearance.Otherwise the case will be called and decided ex-parte in your absence.

//By the Order of the Court//
Counsel for Plaintiffs
Y. VIJAY KUMAR REDDY, ADVOCATE, MAHABUBNAGAR
Ph. No. 9347213379

IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: SECUNDERABAD
O.S.NO.917 OF 2023
BETWEEN:
Shyam Chandak & others ....Plaintiffs
AND
All Concerned & another ......Defendants
To,
ALL Concerned
Sir/s,
Please take notice that the above Plaintiffs have filed the suit for declaration of legal heirs of **Late Sarala Chandak** The matter is posted to 21-11-2023 at 10:30 A.M. If anybody has got any objection or right for grant of the above relifes in favour of the above said plaintiffs they may appear and file their objection before the said court on the said date, otherwise the matter will be decided in the absence as per the rules.
(BY ORDER OF THE COURT)
DINESH MUNDADA
ADVOCATE
office No.4, M.No.5-8-352/4, Fist Floor, Raghava Rama Towers, Chirag Ali Lane , Abids, Hyd-01
Cell: 9849363005

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE HYDERABAD
EP.NO. 209 OF 2023
IN
O.S.NO. 1503 OF 1998
BETWEEN:
P.MAHIPAL REDDY S/O P.Venkat Reddy
..PETITIONER/DECREE HOLDER
VS
S.MADHAVA REDDY
S/O.S.Ramchandra Reddy.
.... RESPONDENT/J.Dr.
To,
S.MADHAVA REDDY S/O S.Ramchandra Reddy, Aged 62, R/O 17-1-376/576, EWS-140, New Santhosh Nagar Colony, Hyd- T.S.
The above petitioner/Decree Holder filed above E.P. seeking eviction. warrant against you. Please take notice that the above E.P. is posted to 24-11-2023 for your appearance..
If you failed to appear before the court the case will be decided in your absence..
(BY ORDER OF THE COURT)
MADHAVA RAO
ADVOCATE
#506/A 5 Floor, KARAN COMPLEX SO Road Secunderabad-03
Cell: 94400 56551

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM XVII METROPOLITAN MAGISTRATE CYBERABAD, AT : RAJENDRANAGAR
O.S.No: 240 OF 2020
Between:
Mr. Mohd. Abdul Khadeer Pasha ..... Plaintiff
AND
Mr. Mohd Abdul Salaam others ..... Defendant
To,
2. Sri. B. Siddeshwar S/o. Late Monoji,aged about 44 years Occ: Lebour R/o.Gollapally Village, Shamshabad Mandal,R.R. District
3. Smt. B. Shoba Bai W/o. B. Janardhan, aged about 41 years occ: Housewife R/o.Gollapally Village, Shamshabad Mandal, R.R. District
Sir,
You the Defendants 2 & 3 are hereby informed that the Plaintiff filed the above O.S for Specific Performance of Contract in respect of the suit schedule property. Take notice that the matter stands posted to **30.11.2023**. If anybody have any objections whatsoever, shall approach before the Hon'ble court on **30.11.2023at 10:30 AM** with the documentary evidence/counter/objections, failing which the matter would be decided inaccordance with the law by setting you exparte.
//BY ORDER OF THE HON'BLE COURT//
M/S. MOUNIS ABIDI
ADVOCATES
Associates #236 'A' Class, New Malakpet,Hyderabad-500024
Cell: 9985172500

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: RAJENDRANAGAR
O.S.NO. 414 of 2023
Between:
1. Neomi Augustine Sane, D/o. late Sane Augustine Narayanrao, Aged about 36 years Occ: Pvt Employee, R/o. Flat No.01, Saiba Apartment 51, Gurunanak Society, OPP NIBM Road, Kondwa, Pune, Maharashtra-411048.
2.Noel Augustine Sane, S/o. late Sane Augustine Narayanrao, Aged about 34 years Occ:Pvt Employee, R/o.Flat No.9, Near Kailash Super Market, Roshma Rivera, Viman Nagar,Pune City, Pune, Maharashtra-411014
....PLAINTIFFS
A N D
The Tahsildar, Rajendranagar
... DEFENDANTS
All concerned
NOT ICE
The plaintiffs herein have filed the above suit for declaration to declare them as legal heirs of late Augustine Narayan Rao Sane S/o Narayan Rao against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 30-11-2023.
Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorised counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.
(BY ORDER OF THE COURT)
(P.RAJU BABU)
ADVOCATE
Upparpally, Hyderabad
Cell:9392466070

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM XVII METROPOLITAN MAGISTRATE CYBERABAD, AT : RAJENDRANAGAR
I.A..No: 488 OF 2020
IN
O.S.No: 240 OF 2020
Between:
Mr. Mohd. Abdul Khadeer Pasha .....Petitioner/Plaintiff
AND
Mr. Mohd Abdul Salaam .....Respondents/Defendants
To,
2. Sri. B. Siddeshwar S/o. Late Monoji, aged about 44 years Occ : Lebour R/o.Gollapally Village, Shamshabad Mandal, R.R. District
3.Smt.B.Shoba Bai W/o.B. Janardhan, aged about 41 years occ : Housewife R/o.Gollapally Village, Shamshabad Mandal, R.R. District
Sir,
You the Defendants 2 & 3 are hereby informed that the Petitioner filed the above suit for Specific Performance of Contract in respect of the suit schedule property along with the I.A No. 488 of 2023 for grant of interim Injunction in respect of the petition schedule property. Take notice that the matter stands posted to 30.11.2023. If anybody have any objections whatsoever, shall approach before the Hon'ble court on 30.11.2023at 10:30 AM with the documentary evidence/counter/objections, failing which the matter would be decided in accordance with the law by setting you exparte.
//BY ORDER OF THE HON'BLE COURT//
M/S. MOUNIS ABIDI
ADVOCATES
Associates #236 'A' Class, New Malakpet, Hyderabad-500024

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDAK DISTRICT AT MEDAK
IA No. 263 OF 2023
IN
A.SSR .No. 659 OF 2023
Between :
Papakannu Venugopal Reddy
...Pet / Appellant / Defendant No.13
And
A.Narayana S/o. A.Rajaiah
and others ...Res / Respondents/ Plaintiffs
Gurram BaikadiY adamma
W/o. Late Ramaiah (died) and others
...Res / Respondents / Defendants
17. A.L. Sudarshan & Co., R.P.Road Secunderabad rep. by its Managing Partner, A.L.Sudershan S/o. A.L.Lakshmipathi, aged 70 years, Occ: Business, R/o. H.No.1-1-725/1, New Bakaram,Gandhi Nagar, Hyderabad
19. Papakannu Vijayabharathi, W/o. P. Dhasharatha Rami Reddy, aged 60 years, Occ: House wife,
20. Papakannu Pradeep Reddy, S/o. P.Dhasharatha Rami Reddy, aged 42 years, Occ: Business & Agr Res. No. 19 & 20 are R/o. H.No. 25-2-538, Chityapuri Colony, Behind Nandini Apartments, Vedaya Palem, Nellore Rural (A.P.)
21. Papakannu Sandeep Reddy, S/o. P.Dhasharatha Rami Reddy, aged 42 years, Occ: Business, R/o. Flat No.305, Ektha Prime Basil Heights Road No.7, Jubilee Garden, Kondapur, Hyd-84
...Respondents / Plaintiffs & Defendants
Please take notice that, the above named petitionerfiled the above appeal before the Hon'blePrincipal District & Sessions Judge, MedakDistrict at Medak against you and the aboveIA filed for condone the delay in filing appeal and the said IAis posted for your appearance on 5-12-2023.
You are hereby summoned to appear before the above said court in person or through a pleader duly instructed to answer all material questions relating to the above IA or who shall be accompanied by some person able to answer all such questions on 5-12-2023 at 10:30 A.M to answer the claim or any defense.
If you fail to appear on the day mentioned above the matter will be heard and determined in your absence.
(BY ORDER OF THE COURT)
B.M.Krishna Reddy, Advocate
Plot No.31, Swarnadhama Nagar Old Bowenpally, Secunderabad- 11

CHANGE OF NAME

I, KATROTH SHIVA KUMAR S/o K. Peekya Nayak, R/o. H.No. 14-20-577/164/B, Vivekananda Nagar, Balanagar, Medchal-Malkajgiri Dist, TS. henceforth shall be know as **KATROTH GATTU** for all my future purposes. **Ph: 9490191840**

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.S. No. 3929/2023
Between:
Mr. Syed YousufHussainSarosh ....Plaintiff
AND
The Tehsildar, AmberpetMandal, Hyderabad.
All Concerned. ...Defendants
NOTICE
To
ALL CONCERN
The general public are hereby informed that the above SUIT is filed to declare the plaintiff as legal heir of the deceased Smt. Shakeela Sultana and Syed AmjadHussainKhatib and the same is posted to 22-11-2023 for objection if anybody he/she may appear at 10.30 am. Before the Hon'ble Court either in person or through Advocate failing which the case will be decided in your absence.
(BY ORDER OF THE HONOURABLE COURT)
Sd/-
HABEEB AHAMED
Advocate for Plaintiff,
H.No. 1-116/B. Peerancheu (V), Gandipet (M), Ranga Reddy District.

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA NO 65/2020
in
EP NO 78/2017
in
OS NO 126/2007
ఎన్.రవికుమార్ ... పిటిషనరు
వర్సెస్
ఆర్.రాములు వగైరాలు ...... రెస్పాండెంట్స్
To
ఆర్ 2 రావూరి వెంకట సుబ్బయ్య తండ్రి లేట్ రాములు డోర్ నెంబర్ 301, సి బ్లాక్, గ్రీన్ టెర్రస్, శాంతినగర్, నాలుగో లైను కొండాపూర్, శేరిలింగంపల్లి , రంగారెడ్డి జిల్లా,
ఈ నెంబరు ఇపీలో1 వ జె డి ఆర్ అయినా రాములు చనిపోగా వారికి వారసులుగా మిమ్మలను చేర్పించమని పై నెంబర్ పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 09.11.2023 కి వాయిదా వేసి ఉన్నారు కావున వాయిదా రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టును హాజరై మీకు గల ఆక్షేపనులు తెలియజేయవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 09.11.2023
ఇట్లు
మొలకలపల్లి అజయ్ బాబు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్
రాజా పానగల్ రోడ్డు, ఒంగోలు

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
OS.No. 2083 OF 2023
Between:
Union Bank of India,
(Erstwhile Andhra Bank),
Khairatabad Branch ...... **Plaintiff**
AND
Mrs.GukantiKalyani
W/o. G.Santhosh Kumar
R/o. H.No.1-3-183/40/21/1, P.T.Colony, Gandhi Nagar, Musheerabad(M), Hyderabad, T.S-500080. ....Defendant
Whereas the above mentioned plaintiff has instituted a suit against you for **Recovery of money.** you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **13 day of November 2023** at 10-30 O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence.
Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.
Given under my hand seal of this court this **09th Day of October 2023**
Sd/- M.Kanakadurga, Advocate
H.No19-4, Niharika Nivas, Gautam Nagar Road, Near Rail Gate, Malkajgiri, Medchal/ Malkajgiri Dist 500047
Cell No: 9030484458
Email: durgaimpeccable@gmail.com.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE SANGAREDDY
MV.OP. NO.01 OF 2023
Between:
Smt. Najmunnisa & Others ...Claimants
AND
Sonamoni Bala Swamy & Others ...Respondents
To
Sonamoni Bala Swamy, S/o Jangaiah aged about 40 years, Occ: Driver of Crime Vehicle bearing No. TS 07 UA 1002. R/o. H.No. 15-43/1, Ranganayakula Thanda, Mamidipally, Saroornagar, Rangareddy District, T.S
NOTICE
To take notice that the claimant filed a claim for compensation against the respondents and the same case is posted to 14-11-2023 for your appearance (Respondent No. 1) before Hon'ble III Additional District Judge, Sangareddy at 10.30 A.M., by person or through counsel failing which the matter will be decided against you.
// BY COURT ORDER //
T. SATHYANARAYANA,
B. ARJUN
Advocates
Sangareddy
Cell: 9989744999
Date: 2-11-2023
Place: Sangareddy

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XI M .M
AT : RAJENDRA NAGAR
O.S.NO. 346 OF 2023
Between:
R.Nagajyothi ....Petitioner
AND
1) The Tahsildar, Rajendra nagar
2) All Concerned ......Respondent
It is submitted that before this Nava telangana in the above said O.S.No. 346 OF 2023 filed by the petitioner for 1,00,000/-(one Lakh Only) in the LIC life insurance corporation of India, legal heir of the late Mallesh Yadav W/o.R.Nagajyothi, 1. R Nagajyothi **W/o.LATE Mallesh Yadav, 2.** R Bhanu Teja Yadav S/o Late Mallesh Yadav, 3. R Anvika D/o Late Mallesh yadav and this Hon'ble court ordered for the paper publication against the defendant as well as the All concerned.
It is further submitted as per this Hon'ble court orders petitioner published in NAVA TELANGANA on 02-11-2023.
G. BANDAIAH ADVOCATE
Rajendranagar, Hyderabad
Cell: 9949209434

IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY COURTS
AT : L.B.NAGAR
O.S.NO.84 OF 2023
BETWEEN:
K.Ashok and another ......Plaintiffs
AND
Palvai Chaithanya .....Defendent
To,
Palvai Chaithanya, D/o.P.Anand Reddy, Aged about 40 years, Occ: Household, R/o.H.No.16/A, Karan Bagh, Saidabad colony, Hyd
That the plaintiffs filed the above O.S.No.84 OF 2023 for declaration and perpetual injunction against the defendant herein in admeasuring 355 Sq.yds or equivalent to 296.82 Sq.mtrs, Situated at indranagar Colony, Kurmalguda village, Balapur mandal(the than Saroornagar mandal), Ranga Reddy district and bounded by **North:** Plot No.5 & 6. **South:** Plot no.8,**East:** Neighbours land and **west:** 25'wide road. The Hon'ble Court was pleased to order the substitute service and posted the above O.S.No. 84 OF 2023 for appearance of the defendant on 14-11-2023
Please take notice in the above O.S.No.84 OF 2023 and appear personally or through an advocate on 14-11-2023 at 10:30 A.M. before above said court V Addl Junior Civil Jundge, Ranga Reddy Courts, At L.B.Nagar, failing to appear on the above time and date you will be set expartee and the matter will be decided on basis of the documents available on records
(BY ORDER OF THE COURT)
K.SADA SIVA REDDY
ADVOCATE
Office :17-1-386/SN/9, Reddy Nagar, Saidabad. Hyd
Cell:9848996050

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

మార్నింగ్ వాక్‌లో మధుయాష్కీ



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మహావీర్ హరిన వనస్థలి నేషనల్ పార్క్‌లో మార్నింగ్ వాక్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కాలనీ సమస్యలనే మేనిఫెస్టోగా పెట్టి, వాటిని పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అమెరికాలో న్యాయవాదిగా పనిచేసే నేను..ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. మీ పిల్లల పై చదువులకు అమెరికా లేదా ఇతర దేశాలకు పంపడానికి అన్ని రకాలుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, కృపాకర్ రెడ్డి, శైలజ రెడ్డి, పుష్పలత తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి బాటలు వేశాను..అవకాశం ఇవ్వండి..



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేశానని ,మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని విజ్ఞానపురి కాలనీలో జరిగిన కాలనీవాసుల ఆత్మీయ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా నిధులు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. అందుకే ధైర్యంగా మీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నాను.. మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మీరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని పార్టీల నాయకులు మా ప్రభుత్వం వేసిన రోడ్లలో తిరుగుతూ, అభివృద్ధి చేసిన పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నడుస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందుతూ, ఏర్పాటు చేసిన గ్రౌండ్లలోనే సభలు నిర్వహిస్తూనే మహేశ్వరం నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. అభివృద్ధి కొనసాగలాంటే మరొక్కమారు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'కమ్యూనిస్టు పార్టీని ఆశీర్వదించండి'

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్



శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాను ఆశీర్వదించాలని ఆ పార్టీ అభ్యర్థి కొంతం మాధవ రెడ్డి కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం పెద్ద అంబర్ పేట మున్సిపల్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలు తెలంగాణ కమ్యూనిస్టు పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో మద్యం, డబ్బు ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని.. అందుకే ఓటర్లు మద్యానికి, డబ్బుకు దూరంగా ఉంటూ..నిజమైన ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని వివరించారు. రెండేళ్లుగా దళిత బంధు ఇస్తామని మాయమాటలతో కాలం గడుపుతన్నారని విమర్శించారు. లక్షల కోట్ల బ్లాక్ మనీ ఉందని చెప్పిన నరేంద్ర మోడీ..దానిని బయటకు తీయడంలో ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. కాలం గడుస్తున్నా ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు జరగడంలో నిర్లక్ష్యం దాపరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలం దరూ బీరువా గుర్తుకు ఓటేసి తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాను ఆదరించాలని కోరారు.

ఎల్బీనగర్‌లో పట్టుబడ్డ రూ.7.50లక్షల నగదు

నవతెలంగాణ - హయత్ నగర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం ఎల్బీనగర్ పోలీసులు చింతలకుంటలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా బండ్లగూడకు చెందిన వాసుదేవ్ నుండి రూ.7.50లక్షల నగదును స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాములలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌని భాస్కర్ గౌడ్, ప్రవీణ్ గోవర్ధన్, పాడి జంగయ్య ఆధ్వర్యంలో బుధవారం 50 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు యువత ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటం శ్రీనివాస్, శెట్టి నవీన్ గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శి కుమారుడి వివాహం



నవతెలంగాణ - హయత్ నగర్

సీపీఐ హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి చిన్న కుమారుడు, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సామిడి వంశీ వర్ధన్ రెడ్డి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ, వీఎస్ బోస్, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శులుశ్రీదేవి రమావత్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించండి



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని, వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఉదయ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో బుధవారం చుట్టుపక్కల కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న పాటి వర్షానికే కాలనీలు మొత్తం అతలాకుతలం అయ్యేవి అని గుర్తుచేశారు. కానీ ఎస్.ఎన్.డీ.పీ.నాలాలు ఏర్పాటు చేసి వరదనీరు పోవడానికి ఎంతో కృషి చేశానని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని దాదాపు వేల కోట్ల రూపాయలతో ఎంతో అభివృద్ధి చేశానని వివరించారు. జర్నలిస్టుల సమస్యలు ఇంకా తీరలేదన్నారు. కొందరికి మాత్రమే ప్లాట్ ఇచ్చాం, అర్హత ఉన్న జర్నలిస్టులకు తప్పనిసరిగా అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, ఓరుగంటి వెంకటేష్, కృష్ణమాచారి, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్, ముద్ద కళ్యాణ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్

అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా బుధవారం ఆయన నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీలో ఉన్న పార్కు వాకర్స్ సభ్యులను కలిశారు. ఈ కార్యక్రమంలో చెరుకు ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, మహేష్ రెడ్డి, మాధవ రెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, వినోద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కృష్ణ మోహన రెడ్డి, నిరంజన్ రెడ్డి, వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



8 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

- 8 సెల్ ఫోన్లు, 34 వేల 30 రూపాయలు స్వాధీనం



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎనిమిది మంది పేకాట రాయుళ్లు అరెస్టు అయిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం తెల్లవారుజామున ఆటోనగర్ ఏరియాలోని ఒక ఆఫీసులో కట్ల మహేష్, వేముల రాజేష్, వల్లెపు ఉపేందర్, మానుపాటి వెంకన్న, బొంత వెంకటేష్, కుమ్మెర రమేష్, దశరథ, మానుపాటి దుర్గాప్రసాద్ లు పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే ఎస్ఐ రవి తమ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకున్నారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 8 సెల్ ఫోన్లు,34 వేల 30 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు వారిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

ఇజ్రాయిల్ ఏకపక్ష దాడిని ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ భూభాగాన్ని అక్రమించాలని ఒక సామ్రాజ్యవాద అధిపత్య కుట్రతోటి యుద్ధం కొనసాగుతున్నదని మండిపడ్డారు. అక్టోబర్ 7న జరిగిన హమాస్ దాడిని సాకుగా చూపి గాజా ప్రాంతం నుంచి 10 లక్షల మంది పాలస్తీనా ప్రజలను అక్కడి నుంచి వెళ్లిపోవాలని అదేశాలు ఇచ్చిందని, 8,500 మందికిపైగా మహిళలు, పసిపిల్లలు, వృద్ధులలపై దాడుల్లో చనిపోగా.. లక్షలాది మంది గాయపడ్డారని తెలిపారు.

ఇజ్రాయిల్ అంతర్జాతీయ యుద్ధ న్యాయ సూత్రాలను పాటించడంలేదని, ఆయుధాలు, డబ్బులు పంపడంలో అమెరికా నిస్సిగ్గుగా ఇజ్రాయిల్‌కు మద్దతు ఇస్తుందన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు ప్రజా ఉద్యమాలు పెద్దఎత్తున పాలస్తీనాకు మద్దతు ఇస్తున్నారని, అమెరికా ఒక్కటే ఇజ్రాయిల్‌కు అండగా నిలబడిందన్నారు. దేశంలోని నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం గత సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరిస్తోందని, ఇది మన దేశానికి ప్రమాద కరమని గుర్తుచేశారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కార్యదర్శి లెనిన్, నాగేందర్, అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి తప్పనిసరి

ప్రతి నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధి కారి కార్యాలయాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఇప్పటికే రిటర్నింగ్ కార్యాల యాలకు బందోబస్తును ఇప్పటికే కేటాయిం చారు. నామినేషన్లు, ర్యాలీలకు సంబంధించి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ యాప్ ద్వారా ఆయా రాజకీయ పార్టీల నాయకులు నామినేషన్ వేసేందుకు 48 గంటల ముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి ద్వారా అనుమతి తీసుకునేలా వెసులుబాటు ఉంది. 144 సెక్షన్‌ను అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు కూడా ఉంటాయి.

జిల్లా వ్యాప్తంగా నామినేషన్లు సమర్పించాల్సిన వివరాలు

అసెంబ్లీ నియోజకవర్గం	నామినేషన్ స్వీకరణ	రిటర్నింగ్ అధికారి
1.మేడ్చల్	కీసర ఆర్డీవో కార్యాలయం (కీసర)	రాజేశ్‌కుమార్
2.మల్కాజిగిరి	డిప్యూటీ కమిషనర్ కార్యాలయం (మల్కాజిగిరి)	రవికుమార్
3.కుత్బుల్లాపూర్	డిప్యూటీ కమిషనర్ కార్యాలయం (కుత్బుల్లాపూర్)	సైదులు పులి
4.కూకట్‌పల్లి	డిప్యూటీ కమిషనర్ కార్యాలయం (కూకట్‌పల్లి)	శ్యాంప్రకాశ్
5.ఉప్పల్	డిప్యూటీ కమిషనర్ కార్యాలయం (ఉప్పల్)	అభిషేక్ అగస్త్య

ఏర్పాట్లు పూర్తి చేశాం



ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశాం. రిటర్నింగ్ అధికారి కార్యాలయాల ఎదుట నామినేష్ల స్వీకరణ రంగం సిద్ధమైంది. నామినేష్ల సమయంలో అభ్యర్థులు, వారితో పాటు వచ్చిన వారు ఎన్నికల నిబంధనలు పాటించాలి. ఎన్నికలు, ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేశాం.

– గౌతమ్,
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్



మహిళా అభ్యున్నతి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్‌లోని మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే మహిళలకు అన్ని సంక్షేమ పథకాలు అందుబాటులో వస్తా యని ప్రకటించారు. గృహలక్ష్మి పథకం ప్రత్యేకంగా ఆడపడుచుల కోసం తయారు చేశామని అన్నారు. ఒక మహిళగా తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.
నవతెలంగాణ-బేగంపేట్

విస్తృతంగా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించడంతో పూర్తి నగదు విడుదల చేశారు. గ్రీవెన్స్ కమిటీకి 185 కేసులు రాగా అందులో 141 డిస్పోజ్ చేశారు. ఆరు కేసులకు ఎఫ్ఐఆర్ నమోదు కాగా ఐటీ శాఖకు సంబంధించి ఒకటి, కమర్షియల్ ట్యాక్స్‌కు సంబంధించి 2 కేసులు ఉన్నాయి.

గ్రీవెన్స్ కమిటీ ఇలా..

తనిఖీల్లో పట్టుకున్న నగదును అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాలతో తిరిగి తీసుకొనేందుకు కలెక్టరేట్‌లో జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఎఫ్-12లో ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కన్వీనర్ జిల్లా సహకార అధికారి శ్రీనివాసమూర్తి, సభ్యులుగా డీటీవో నర్సింహారావు, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి వ్యవహరిస్తున్నారు.

రూ.50వేల కంటే ఎక్కువ నగదు తరలించొద్దు



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అను సరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలించరాదు. ఒకవేళ తరలిస్తే అందుకు సంబంధించిన సరైన ధృపత్రాలను చూపించాల్సి ఉంటుంది. ఈ విషయంలో అధికారులకు సహకరించాలి. తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించాం. పకడ్బందీగా తనిఖీలు చేపడుతున్నాం.
-గౌతమ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్

పెట్టుబడుల పేరుతో కోట్లు వసూళ్లు



- 200 మంది నుంచి రూ.530కోట్లు సేకరణ
- కొన్నాళ్లపాటు 6 నుంచి 13శాతం లాభాల పేరుతో చెల్లింపులు
- తమ పెట్టుబడి తిరిగివ్వాలని బాధితుల డిమాండ్
- రాత్రికి రాత్రే బిచాణ ఎత్తేసిన నిందితులు
- ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సీసీఎస్ పోలీసులు
- 2.5కిలోల బంగారు ఆభరణాలు, రూ.4లక్షల నగదు స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యాపారంలో పెట్టుబడుల పేరుతో కోట్లు వసూళ్లు చేసి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 2.5కిలోల బంగారు ఆభరణాలు, రూ.4లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ శిల్పవల్లితో కలిసి జాయింట్ సీపీ గజారావు భూపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జీ.రాంబాబు, భీమవరంకు చెందిన పీ.కృష్ణరాజులు విజయవాడలో చాక్లెట్ డిస్ట్రిబ్యూటర్‌గా వ్యాపారం ప్రారంభించారు. అందులో లాభాలు రావడంతో అధిక లాభాల కోసం 'ఫాస్ట్ మూవింగ్ కంజూమర్ గూడ్స్' అనే పేరుతో మరో వ్యాపారాన్ని ప్రారంభించారు. మాదాపూర్‌కు మకాం మార్చిన నిందితులు పెట్టుబడుల పేరుతో స్నేహితులు, వారి బంధువులతోపాటు ఇతరులను ఆకర్షించారు. వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన వారికి 6 నుంచి 13శాతం లాభాలిస్తామని నమ్మించి దాదాపు 200 మంది నుంచి రూ. 530కోట్లు వసూళ్లు చేశారు. మొదట కొన్ని నెలలపాటు 6 శాతం లాభాలు చెల్లించారు. ఆ తర్వాత బాధితులు పెట్టిన పెట్టుబడి నుంచే 6 నుంచి 13శాతం వరకు వారికే తిరిగి చెల్లింపులు మొదలు పెట్టారు. ఇదిలావుండగా తాము వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిని తిరిగి ఇవ్వాలంటూ బాధితులు గత ఆగస్టులో డిమాండ్ చేశారు. దాంతో బిచాణా ఎత్తేసిన ఇద్దరు నిందితులు రాత్రికి రాత్రే పరారయ్యారు. ఆందోళనకు గురైన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీఎస్‌లోని ఈఓడబ్ల్యు బృందం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. చివరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. లాభాల పేరుతో బాధితులకు రూ.427కోట్లు చెల్లించిన నిందితులు కార్యాలయం నిర్వహణతోపాటు ఉద్యోగుల జీతాలు ఇతరాత్ర ఖర్చుల కోసం రూ.50కోట్లు, డిస్ట్రిబ్యూటర్లు, బంగారు వ్యాపారులకు మరో రూ.12కోట్లు చెల్లించగా, ఒక్కొక్కరు రూ.20కోట్ల చొప్పున పంచుకున్నట్టు విచారణ తేలింది. ఈ సమావేశంలో ఏసీపీ ఉమా మహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వారం వ్యవధిలోనే
బీఆర్ఎస్ గూటికి రామ్మోహన్ గౌడ్ దంపతులు



నవతెలంగాణ - వనస్థలిపురం

వారం రోజుల కిందట ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్ గౌడ్ టికెట్ దక్కలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కానీ కాంగ్రెస్ పార్టీ జాబితాలో కూడా ఎల్బీనగర్ నియోజకవర్గం టికెట్ తనకు ఇవ్వకుండా మధు యాష్కీ గౌడ్‌కు ఇచ్చారు. ఈ క్రమంలో రామ్మోహన్ గౌడ్ దంపతులను కలసి మాట్లాడటానికి రాష్ట్ర మంత్రివర్యులు హరీశ్ రావు బుధవారం వారి గృహానికి విచ్చేశారు. అరగంట పాటు ముద్దగోని దంపతులతో చర్చించారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉద్యమ కాలంలో తన వెంట ఉండి ఎంతో సహాయ సహకారాలు అందించిన వ్యక్తి రామ్మోహన్ గౌడ్ అని కొనియాడారు. కష్టపడిన వ్యక్తి రెండుసార్లు మిస్సయ్యాడని, కానీ నిరుత్సాహపడకుండా నియోజకవర్గంలో 11 మంది కార్పొరేటర్స్‌ను గెలిపించుకుని జీహెచ్ఎంసీ పరిధిలో జెండా ఎగరవేశారని గుర్తుచేశారు. రామ్మోహన్ గౌడ్‌కు సీఎం కేసీఆర్ అంటే ఎంతో ప్రేమ అని వెల్లడించారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో మంచి పదవీ ఇస్తామని, పార్టీ పక్షాన నేను బాధ్యత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం రామ్మోహన్ గౌడ్ దంపతులకు గులాబీ కండువాలు కప్పిబీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

మంత్రి సమక్షంలోనే జై జై కాంగ్రెస్ అన్న కార్యకర్తలు...

రామ్మోహన్ గౌడ్ దంపతులను మంత్రి హరీశ్ రావు కలిసి..తిరిగి వెళ్తున్న క్రమంలో రామ్మోహన్ గౌడ్ నివాసంలో ఉన్న కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఓ కార్యకర్త కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు చేరినట్టు అని రామ్మోహన్ గౌడ్‌ను ప్రశ్నించారు. టికెట్ ఇస్తానంటేనే చేరానని ముద్దగోని సమాధానం ఇచ్చారని తెలిసింది.

మంచిరెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 12వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న డీసీసీబీ ఉపాధ్యక్షుడు కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి, ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ల కృష్ణ, కొంతం యాదిరెడ్డి, మేతరి అశోక్, తుల్ల దాస్ గౌడ్, నిరంజన్‌రెడ్డి, వస్పరి బాబయ్య, మేతరి శంకర్, చంద్రకాంత్ రఘు, సుధాకర్, శ్రీశైలం, బొడ్డు శ్రీను, రవి, జంగయ్య పాల్గొన్నారు.

యువత చూపు బీఆర్ఎస్ వైపు

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి

యువత చూపు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్కేపురంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మల సమక్షంలో బుధవారం ఎన్టీఆర్ నగర్ ఫేజ్ 1,2లకు చెందిన 100మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆ యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గానికి ఎన్నో కంపెనీలు వచ్చాయని, దీంతో వేలాది మంది యువతకు ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. అందుకే సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్, ఎల్లన్న, జాహీద్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



- మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- ప్రతీ నెల రూ.2,500 ఆర్థిక సాయం
- కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణ సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని..అందుకే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆశీర్వదించి..చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి కోరారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని ఇందిరా గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపెల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నాడు రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్..నేడు రూ.1200కు చేరిందని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సిలిండర్‌ను రూ.500కు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అలాగే మహిళలు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పిస్తుందని, ప్రతీ నెల రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. గతంలో 200 ఉన్న పింఛన్లు క్రమంగా రూ.4వేలు పెంచిందని, దానిని రూ.5వేలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పింఛన్లు తప్ప బీఆర్ఎస్ కొత్తగా ఇచ్చిన పింఛన్లు ఏమి లేవని అన్నారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు అందజేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి తీరుతామని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోక సమస్యలతో అల్లాడుతున్నాయని, గతంలో ఇక్కడి గ్రామాలకు కేంద్ర పురస్కారాలు అందాయని గుర్తుచేశారు. నేడు అదే గ్రామాలలో మౌలిక వసతులైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజీ లేవని ఆరోపించారు. నాడు ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన ఇండ్లే తప్ప.. నేడు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచిన దాఖలాలు లేవని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం పోరాడిన తెలంగాణ.. కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పెద్ద అంబర్ పేట కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరని, అత్యధిక మెజార్టీ అందిస్తారని ఆశిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలతో తనకు అనేక సత్సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. చేయి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించి..ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకుపోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సిద్దంకి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వివిధ కాలనీలకు చెందిన యువత మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ కార్య క్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ మామ, చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ చామకృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ పసుల రాజేందర్, దేవుడి గీత వేణుగోపాల్ రెడ్డి, జయశ్రీ, కందాడు అనుపమసుప్రసేనా రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లేపాక మల్లేష్, నాయకులు ఓరుగంటి కొండలు, గోవర్ధన్, పాలడుగు నాగార్జున, మహిళా నాయకురాలు యంజాల పరమేశ్వరి సంజీవ, గంటా శ్రీనివాస్ రెడ్డి, జక్క సంజీవ రెడ్డి, భాస్కరాచారి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ పై ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు జరుగుతున్నాయి. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొలన్ హన్మంత్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహం చూపుతున్నారు. ఈ క్రమంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె ఎం ప్రతాప్ గౌడ్,యువనేస్తాం ఫౌండేషన్ చైర్మెన్ యువ నాయకులు కేపీ విశాల్ గౌడ్, వైయస్సార్ టిపి(YSRTP) రాష్ట్ర నాయకులు రామ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రషీద్ బుధవారం నగర్ కర్నూల్ ,కల్వకుర్తిలో రాహుల్ గాంధీ విజయభేరి సభలో టీపీసీసీ అధ్యక్షులు మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సారెడ్డి భూపతి రెడ్డి, సుభాష్ రెడ్డి, కృష్ణ, తానం శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇఎన్ నగర్ తీన్ కమన్ దగ్గరలో పుష్పలత, ఆధ్వర్యంలో కనక లక్ష్మి, ఉమా రాణి, బక్కి పద్మా, కృష్ణ వేణి,లక్ష్మితో పాటు బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 300 మంది ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో 6 పథకాలను వివరించి రానున్న ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించలని కోరారు. ఎండోమెంట్‌లో ఉన్న ఇండ్లకు పట్టలు ఇప్పించేలా కృషి చేస్తానని ఐఎన్ నగర్‌కు వెళ్ళడనికి తీవ్ర ఇబ్బది అవుతుందని ఆర్‌యుబి సమస్యను పరిష్కరిస్తానని,రిజర్వాయర్ పనులు పూర్తి చేసెలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, రాంచందర్, జీవన్ రెడ్డి, సుమలత యాదవ్, కన్నెమల నాగరాజు, సంతోష్ రాందాస్, కొలుముల లక్ష్మణ్ రావు, ఫరీద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి కార్తీక మాస పూజలు



- సత్యనారాయణ శాస్త్రి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజీ గూడలో గల మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో శుభ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, 32 ఔషధీకృత ద్రవ్యాలు, విశేష అభిషేకాలు, మల్లెపూలు మోదక ములతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 14 నుంచి నెలరోజుల పాటు కార్తీక మాస ఉత్స వాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అన్న ప్రసాద విరాళాలు అందజేయు భక్తులు ఆలయ కార్యాలయంలో తనను సంప్రదించాలని కోరారు. ఆర్థిక సమస్యలు, గృహ,వాస్తు, అనారోగ్య, నవగ్రహ దోషాల నివారణకు అన్నదానం చేయడం ఎంతో లాభదాయకమని తెలిపారు. యధా విధిగా సికింద్రాబాద్ చిలకలగూడ చౌరస్తా, బంజారా హిల్స్ బసవ తారక రామ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగు తాయని ఆయన చెప్పారు.మ ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరంజ్యోతి, గీత, ప్రియ, భక్తులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధి, అయోధ్య నగర్‌కు చెందిన సుమారు 50 మంది యువకులు బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయిరాంరెడ్డి, యువ నాయకుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో గాజుల రామారంలోని పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కమలం కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్‌తోనే భారతీయ జనతా పార్టీలో సాధ్యమని చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో క్రాంతి, విష్ణువర్ధన్ రెడ్డి, లడ్డు, చందు, రాజిరెడ్డి, రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శేరిలింగంపల్లిలో గూలాబీ జెండా ఎగురవేస్తాం

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి, ఆల్విన్ కాలని డివిజన్ తరపునుండి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2, షిరిడి హిల్స్ నగర్, చక్రదరి నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే, బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. పాదయాత్రలో బాగానే ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లినా ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. తనతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేసారు. బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్ , రాజేష్ చంద్ర, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, కృష్ణారావు, వెంకట్ నాయక్, భాస్కర్ రెడ్డి, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్కాజిగిరికి మంత్రి హరీశ్‌రావు రాక



- బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

త్రిబుల్ షఉటర్ మంత్రి హరీష్ గురువారం మల్కాజిగిరిలోని షికారి మల్లయ్య గార్డెన్‌లో జరిగే టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నట్లు టీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గౌతమ్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల రాము యాదవ్ మాట్లాడుతూ మల్కాజిగిరి టీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మంత్రి హరీష్ రావు సభకు గౌతంనగర్ డివిజన్ నుంచి సుమారు 3000 మంది పాల్గొనాలని టీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఉదయము 11 గంటలకు జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పి.వి సత్యనారా యణ సిద్ధిరాములు కృష్ణ గౌడ్, నగేష్ గౌడ్ , వేణు నాయుడు, నర్సింగ్ అనిత ,పంగ కిషన్ పాల్గొన్నారు.

కూకట్ పల్లి టిక్కెట్‌ను బీజేపీ కాకుండా జనసేనకు కేటాయిస్తున్నారని వస్తున్న వార్తల నేపథ్యంలో, తమ పదవులకు బీజేపీ నేతలు, కార్యకర్తలు, డివిజన్ ప్రెసిడెంట్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్య పదవికి వడ్డేపల్లి రాజేశ్వరరావు రాజీనామా చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూడా పదవికి మాధవరం కాంతారావు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలో బలంగా ఉన్న బీజేపీ పార్టీ అభ్యర్థికే టిక్కెట్ కేటాయించాలని అన్నారు. ఇన్ని రోజులు కార్యకర్తలు పడ్డ కష్టాన్ని అధిష్టానం గుర్తించాలని అన్నారు. కూకట్‌పల్లి టిక్కెట్ బీజేపీ పార్టీ అభ్యర్థికి కేటాయిస్తే గెలిపించి రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి బహుమతిగా ఇస్తామని అన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



విద్యార్థులకు సెమినార్‌లు నిర్వహించాలి



- జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్‌కు ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యుల వినతి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యార్థులకు మార్కెట్ అవసరాలకనుగుణంగా తగిన నైపుణ్యాల కోసం శిక్షణ నిచ్చేందుకు సెమినార్‌లను నిర్వహించి, తరగతి గదులను డిజిటలైజేషన్‌కి అనుగుణంగా తయారు చేయాలని జేఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు తెలిపారు. బుధవారం జేఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.కె. విజయకుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా విద్యార్థి నాయకులు శివకృష్ణ, రంజిత్, రాహుల్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు మెస్ బిల్లులను తగ్గించటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వసతిగృహల్లో గతంలో మేం చేసిన ఉద్యమాల కారణంగా మంచాలను తెప్పించటం, రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయటాన్ని మేము స్వాగతిస్తున్నాంమన్నారు. విద్యార్థులను నైపుణ్యవంతులను చేసే విధంగా ఆయా కోర్సులలో ప్రావీణ్యం ఉన్న వారిని తీసుకు వచ్చి, సెమినార్లను నిర్వహించి, తగు శిక్షణనివ్వాలని, పరిశ్రమల సందర్శనకు తీసుకు వెళ్ళాలని, తరగతి గదులను, డిజిటలైజేషనికి అను సరంగా, ప్రోజెక్టరును ఏర్పాటు చేసి, తరగతి గదులలో చదువుకునే వాతావరణం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి కోర్సులో కొన్ని ప్రముఖమైన సబ్జెక్టులను, సీనియర్ అధ్యాపకులచే భోధించాలని కోరారు. ఒక స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా డిపాట్ మెంట్‌కు ఓ ఆవరణలో ఆయా డిపార్ట్ మెంటుకు సంబంధిం చిన శాస్త్రవేత్తల చిత్రాలను, మన పూర్వ విద్యార్థులు ఎవరైనా బాగా మంచి రంగాల్లో స్తిరపడితే వారి చిత్రాలను ఏర్పాటు చేయాలని తద్వారా ప్రస్తుత విద్యార్థులు సైతం ఏదో సాధిం చాలనే తపనతో తమ చదువును కొనసాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పవన్, చందు, రంజిత్ ,వంశీ , శశి. ప్రీతమ్, సింహాద్రి పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ-కుత్బులపూర్

కుత్బుల్లాపూర్ నియోజవర్గం 130 డివిజన్ సాయిబాబా నగర్‌లో ఖురేషి అధ్యక్షులు మహమ్మద్ గౌస్ ఖురేషి, షేక్ రవూఫ్ మహమ్మద్ యూసుఫ్ ఖాన్, మహమ్మద్ జుబైర్ ఖాన్, మహమ్మద్ అజార్ వారి మిత్ర బృందం సుమారు 300 మందితో బీఆర్ఎస్ పార్టీ నుండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, ఆరిఫ్, తానం శ్రీధర్ రెడ్డి, వీరేష్ గుప్త, సొమ్మనగారి శ్రీధర్ రెడ్డి, రాంచందర్, గురువా రెడ్డి, జాకీర్, జస్సి, గణేష్, సంతు, సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులు తీసుకోవాలి



- **సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.శంకర్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీలో, సీఐటీయూ లేబర్ ఆఫీస్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.శంకర్, పి ధర్మారావు, ఏ రంగారెడ్డి, నరసమ్మలు పాల్గొని మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులందరూ, కార్మిక సంక్షేమ బోర్డు నుండి గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు దారులకు ప్రమాద బీమా రూ. 6 లక్షలు, సాధారణ మరణానికి లక్ష 30 వేల రూపాయల తోపాటు, డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్‌ల కింద రూ. 30 వేలు అందజేయబడతాయన్నారు. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించి రక్త పరీక్షలు చేస్తారని దాంట్లో భాగంగానే, సుమారుగా 60 మందికి వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిలు, శివయ్య, కృష్ణ ,విజయ ,సునీత ,రాములు ,కృష్ణ, బాబురావు, శర్మ , కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జోరు ఎవరూ తట్టుకోలేరు

- **తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండానే**
- **బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**
- **బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో వీస్తున్న గులాబీ (బీఆర్ఎస్) పార్టీ జోరు ఏ పార్టీ నేతలు (పార్టీలు) తట్టుకోలేరని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ , శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సోమయ్య నగర్ లోని ఎం.కె.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన "ప్రజా ఆశీర్వాద సభ" కు వారితోపాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజా సంక్షేమం, సుపరిపాలనతో చేపట్టిన మిషన్ భగీరథ తో మంచినీటి సరఫరా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ ప్రజలకు వివరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం ముచ్చటగా మూడవసారి విజయకేతనం ఎగరవేసేందుకు రూపొందించిన మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హెచ్ఎంటి ఖాళీ స్థలంలో ఆర్టీసీ బస్ డిపో, మెడికల్ కళాశాలతో పాటు జగద్గిరిగుట్ట పై వెలసిన శ్రీవారి ఆలయ పునర్నిర్మాణానికి తగిన చర్యలు వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకుల పట్ల ప్రజలను జాగృతం చేస్తూ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగోపుల బాబుగౌడ్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు రాయి విగ్నేష్, మహిళ అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్, మాజీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ ముదిరాజ్, ఎస్సీ విభాగం అధ్యక్షులు చుండూ రు దాసు, బీసీ విభాగం అధ్యక్షులు విట్టల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో బీసీలకే టికెట్ కేటాయించాలి



- **బీసీలకు టికెట్ కేటాయించకపోతే ఏకతాటిపై నామినేషన్ దాఖలు చేస్తాం**
- **బీసీ ఐక్య వేదిక కన్వీనర్ భాశెట్టి నర్సింగ్ రావు**

నవతెలంగాణ- కూకట్‌పల్లి

కూకట్‌పల్లి బీసీ ఐక్య వేదిక కన్వీనర్ భాశెట్టి నర్సింగ్ రావు, కొ కన్వీనర్ యంజాల పద్మయ్య బుధవారం బీసి ఐక్య వేదిక కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కన్వీనర్ భాశెట్టి నర్సింగ్ రావు మాట్లాడుతూ సీఎం చంద్రశేఖర్ రావు మొదటగా దళితులకు, మైనారిటీలకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్‌లు అమలు చేశారు. బీసీ వికాస సమితి ద్వారా బీసీలకు కూడా కళ్యాణ లక్ష్మి, బీసీ బంధు అమలు చేయాలనీ రాష్ట్ర మంత్రులకు, ప్రభుత్వానికి విన్నవించుకుని పోరాటాల ఫలితంతో సాధించామని, బీజేపీ ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించిన జనగర్జన సభలో కేంద్ర మంత్రి అమీత్ షా బీజేపీ ప్రభుత్వం అధికారంలో వస్తే, బీసీ వ్యక్తికి ముఖ్య మంత్రి పదవి అని ప్రకటించినందుకు బీసీ ఐక్య వేదిక ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నామని తెలిపారు. అలాగే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్‌లు అధికంగా కేటాయించాలని బీసీ వర్గానికే ముఖ్యమంత్రి పదవి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే కూకట్‌పల్లి బీజేపీ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, బీసీ ఐక్య వేదిక సమావేశమై కూకట్‌పల్లిలో ఎవరికి మద్దత్తు ఇవ్వాలనేది బీసీ ఐక్య వేదిక నుంచి అభ్యర్థిని పోటీలో నిలుపాలనే అంశంపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో తూము శైలేష్ కుమార్, వడ్ల వెంకటేష్, రాచమల్లు శేఖర్ గౌడ్, తూము సంతోష్, సప్పిడి వెంకటేష్, సీపీఐ కృష్ణ, సి పండిత్ రావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలే విజయ సోపానాలు



- **మైనంపల్లి వాణి హన్మంతరావు**

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలే విజయ సోపానాలు అని మైనంపల్లి వాణి హన్మంతరావు అన్నారు. బుధవారం ఆమె వినాయక నగర్ నవభారతీయ హై స్కూల్ చంద్రగిరి కాలనీలో సంతోషిమా మహిళా సమైక్య ఆధ్వర్యంలో 200 మంది మహిళా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ కాపీ కొట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కర్నాటక రాష్ట్రంలో మాదరిగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తుందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు గుర్తించి హస్తం గుర్తుకు ఓటు వేసి ఆయనను మరో మారు గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీను,మహిళా సమైక్య అధ్యక్షురాలు అక్కల రాధ,పావని, సంగీత, ఉష,సంధ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో చంద్రబాబుకు ఘన స్వాగతం





నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు నగరంలో ఘనస్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం బేగంపేట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం వరకు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మార్గమధ్యంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వద్ద తెలుగుదేశం రాష్ట్ర నాయకులు, తెలుగు మహిళలు, ఆయనకు పూల మాలలు వేసి, మంగళ హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, పార్లమెంటు అధ్యక్షులు సాయిబాబా, ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, పెద్దోజు రవీంద్రా చారి, బిల్డర్ ప్రవీణ్, వల్లారపు శ్రీనివాస్, మ్యాడం రామేశ్వర్ రావు, ప్రదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు సహా నియోజకవర్గంలోని కూకట్‌పల్లి, ఫతేనగర్, అల్లాపూర్ డివిజన్‌లకు చెందిన వెయ్యి మంది కాంగ్రెస్ కార్యకర్తలు, కూకట్‌పల్లి చిత్తరమ్మ ఆలయం నుండి ప్రగతి భవన్‌కు ర్యాలీగా బయలుదేరి, మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,ఎమ్మెల్సీ నవీన్ రావు ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గొట్టిముక్కుల విశ్వతేజేశ్వర రావు, రాజ మల్లయ్య, చిన్ను బాయ్, పుష్పరాజ్, డాక్టర్ ఆకయ్య, కంచి స్వామి మల్లేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

చాడ సురేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్‌గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

బీజేపీ జాతీయ నాయకులు, హన్మకొండ మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగాబుధవారం జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కలిన వారిలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, మేడ్చల్ మండల బీజేపీ కార్యదర్శి మహేష్, నాయకులు బాలకృష్ణ, ప్రవీణ్ ఉన్నారు.

బ్రెస్ట్ కాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- డాక్టర్ ఏ.కిరణ్ కుమార్
- బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవేర్నెస్ వాక్
- పాల్గొన్న 200 మందికి పైగా కాలనీవాసులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ఎ.కిరణ్‌కుమార్ తెలిపారు. ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఅవుట్ కాలనీలో క్యాన్సర్ స్పెషలిస్టు డాక్టర్ ఏ.కిరణ్ కుమార్ బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా ఈ మధ్యకాలంలో ఎక్కువ శాతం మహిళలు రొమ్ము కాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. కానీ ఈ వ్యాధిని ఆదిలోనే గుర్తించి కొన్ని మెళకువలు పాటిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు. ఆధునిక జీవన ప్రమాణాలు, ఆహారపు అలవాట్లు ఈ వ్యాధి వ్యాప్తిని ఉధృతం చేస్తుంది. సమతుల్యమైన ఆహారం, రోజు వ్యాయామం వల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.

ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత డాక్టర్‌ని సంప్రదించి సలహాలు పాటిస్తే మహిళలను ఈ వ్యాధి నుంచి కాపాడవచ్చు అని, చికిత్స విధానాలను వివరించారు.'

పాల్గొన్న 200 మందికిపైగా కాలనీవాసులు

రొమ్ము క్యాన్సర్‌పై ఆడవారికే కాకుండా మగవారికి, అన్ని వయసుల వారికీ అవగహన అవసరమని తెలియచేయడం కోసం చిత్రా లేఅవుట్ కాలనీలో అవగాహన నడక నిర్వహించారు. దాదాపు 200 మంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కొంతమంది రొమ్ము క్యాన్సర్ జయించిన మహిళలు తమ అనుభవాల్ని పంచుకుని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ నివాస వైద్యులు, కాలనీ ప్రెసిడెంట్ నగేష్, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

మయోర కంపెనీ మేనేజర్, హెచ్‌ఆర్‌పై చర్యలు తీసుకోవాలి

- బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్
- కార్మికులతో కలిసి కంపెనీ ఎదుట నిరసన



నవతెలంగాణ-మేడ్చల్

గుడ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మయోర ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు బీఆర్టీయూ కార్మిక యూనియన్‌లో చేరిన వారిపై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోందని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. బుధవారం కార్మికులతో కలిసి కంపెనీ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. గత నాలుగు నెలల క్రితం మయోరా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు బీఆర్టీటీయూ యూనియన్‌లో చేరినట్లు తెలిపారు. ఈ యూనియన్‌లో చేరిన కార్మికులను కంపెనీ మేనేజర్ వీరభద్రరావు, హెచ్‌ఆర్ జోసఫ్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. యూనియన్‌లో చేరిన కార్మికులపై భౌతిక దాడులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకారణంగా తప్పుడు మాటలు విని కంపెనీ నుండి తొలగిస్తున్నారని వాపోయారు. కార్మికులను పట్ల ఇబ్బందులకు గురి చేస్తున్నా కంపెనీ మేనేజర్ వీరభద్రరావు, హెచ్‌ఆర్ జోసఫ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన బోనస్, జీతభత్యాలు సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. యజమాన్యం తక్షణమే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో బీఆర్టీయూ తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్టీటీయూ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు బాల మల్లేష్, నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి శ్రీను,జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, మహేష్, ట్రెజరర్ సిహెచ్ ప్రసాదరావు,మురళి, వెంకటరావు, ధర్మారావు, మహేష్, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు

- బొమ్మలపల్లి నర్సిహులు యాదవ్
- ఆద్రాస్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-శామీర్‌పేట

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు విస్తున్నాయని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సిహులు యాదవ్ అన్నారు. అద్రాస్‌పల్లి గ్రామంలో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, ఎంపీటీసీ అఖిలేష్‌రెడ్డి, ఆద్రాస్‌పల్లి గ్రామాధ్యక్షుడు నాగేష్, మాజీ సర్పంచ్ పత్తి యదగిరి, మాజీ ఎంపీటీసీ దోసకాయల వెంకటేష్, మండల వైస్ ప్రెసిడెంట్ రామిడి శశిధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ కీసరి నర్సింహులు, పట్టబాల్ నర్సింహ, శేఖర్‌యాదవ్, సంజీవ, శ్రీను, ఆంజనేయులు, రమేష్, శ్రీకాంత్, దుర్గేష్, శంకరయ్య , రాజు , నర్సింహులు , సుధాకర్, , సత్యనారాయణ, రవి కూమార్,సాయికిరణ్, శంకర్, అంజయ్య, శంకరయ్య ఉన్నారు.

మేడ్చల్‌లో నేడు బీఆర్ఎస్ ఎన్నికల ర్యాలీ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలంలో గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో భారీ ఎన్నికల ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌లు బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. కాగా మేడ్చల్ రూరల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డాక్టర్ ఏఎస్ రావు జీవిత చరిత్ర ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ వ్యవస్థాపకుడు, ఉత్తమ శాస్త్రవేత్త, డాక్టర్ ఎఎస్ రావు వర్ధంతిని పురస్కరించుకుని ఏఎస్‌రావు నగర్‌లోని హోమీ జే బాబా కమ్యూనిటీ హాల్లో డాక్టర్ ఏఎస్‌రావు నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన జీవిత చరిత్ర, బుర్ర కథ ప్రదర్శనను నిర్వహించారు. ఏఎస్‌రావు చేసిన సేవలు చిరస్మనీయమం పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, సుబ్రమణ్యం, శంకర్ రావు, రాజేంద్రన్, శ్రీనివాస్, ఎంఎస్ఎన్ రాజు, విజయ్ కుమార్, శివ కుమార్ రాజేశ్వర్ రామామూర్తి, కృష్ణమూర్తి, ఏస్ ఎన్.చారి, మూర్తిరాజు,ఏఎస్ రావు నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా ఆశీర్వదించండి



నవతెలంగాణ-కాప్రా

తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఉప్పల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాననిఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్‌పార్క్, కృష్ణనగర్, మంగాపురం, ఇందిరానగర్, బక్షిగూడ, వెంకటేశ్వర నగర్, తిరుమలానగర్ కాలనీలో పరమేశ్వర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతూ, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ఎక్కడ చూసినా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయన్నారు. అభివృద్ధి కుంటుపడిందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులకు దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ, సమస్యలపై లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాఘవరెడ్డి, సీతారాంరెడ్డి, కొత్త అంజిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, అంజయ్య, నరేందర్, శ్రీనివాస్ ముదిరాజ్, మల్లికార్జున్, నవీన్‌గౌడ్, మహేందర్, ఉదయ్ కిరణ్, ప్రీతం, సాయి కృష్ణ, వేణు, నవీన్, ముంతాజ్, యూసుఫ్, హజీ, సాంబయ్య, మహేష్, రహీమ్, శివ, వెంకటేష్ బాబు, వినోద్, సురేష్ మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

హౌసింగ్ బోర్డు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులుగా

జి.వి. రమణా రెడ్డి, జగదీశ్వర్ రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేన్‌ముజీబ్) ఆదేశాల మేరకు హౌసింగ్ బోర్డు యూనిట్ ఎన్నికల అధికారి కె.ఆర్.రాజ్ కుమార్, సహా ఎన్నికల అధికారి వైదిక్ శస్త్ర ఆధ్వర్యంలో బుధవారం హౌసింగ్ బోర్డు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. హౌసింగ్ బోర్డు యూనిట్ అధ్యక్షుడిగా జి.వి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా సి.హెచ్. సంజీవరెడ్డి కార్యదర్శిగా ఆర్. జగదీశ్వర్ రావు సంయుక్త కార్యదర్శిగా ఏ. రామ్ కుమార్, ఎం.ప్రణయ్, కోశాధికారిగా ఆర్.రఘురాం కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అజ్మీర రాంబాబు, మహమ్మద్ అబ్దుల్ సలీం కార్యనిర్వాహక సభ్యులుగా మొహమ్మద్ అబ్దుల్ ముక్తదీర్, జె.సాయి వర్ధన్, మొహమ్మద్ రహీం, జీ.భాగ్యలక్ష్మి, బి.వెంకటేశ్వర్లు, కె.నిరంజన్ రెడ్డి, మహమ్మద్ సజావుద్దీన్, సి.మల్లేష్ ఎన్నికయ్యారు. వీరికి ఎన్నిక ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. నూతన యూనిట్ సభ్యులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్‌ను సన్మానించి జిల్లా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ముజీబ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికయిన యూనిట్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ, రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటుకు.. తొమ్మిదవ స్పోర్ట్స్, గేమ్స్‌లో ఉద్యోగులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి

నవ తెలంగాణ-అంబర్‌పేట:

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం డిడీ కాలనీలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఆరు మేనిఫెస్టోలో పొందు పరిచిన సంక్షేమ పథకాలను తప్పనిసరి అమలు అయ్యే విధంగా కృషి చేస్తానని అంబర్‌పేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పనులు చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కులమత పెద్దలతో



సమావేశమై మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శ శంభుల శ్రీకాంత్ గౌడ్, అభిజిత్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బీజేపీకి తుమ్మల ప్రఫుల్ రామిరెడ్డి రాజీనామా

- త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తా

నవతెలంగాణ-ముషీరాబాద్

సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు తుమ్మల ప్రఫుల్ రామిరెడ్డి బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం బుధవారం చిక్కడపల్లిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీజేపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం తనకు ఇచ్చిన హామీలు అమలుపర్చకపోగా పార్టీ ముషీరాబాద్ టికెట్ కై తీవ్రంగా శ్రమించిన పరిగణలోకి తీసుకోకుండా అశ్రద్ధ చూపినందుకు బీజేపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన మూడేళ్లుగా పార్టీ కోసం నిరంతరం శ్రమించి పార్టీ అభివృద్ధికి పాటుపడినట్లు తెలిపారు.



అటువంటి తనకు బీజేపీ టికెట్ కేటాయించకపోవడం తీవ్ర విచారకరమన్నారు. కార్యకర్తలు అనుచరుల తో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానన్నారు.

ప్రధాని నిర్ణయం గొప్పది..

- సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు

నవతెలంగాణ-అంబర్‌పేట:

బీసీని ముఖ్యమంత్రి చేస్తాననీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయం గొప్పదని సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు అన్నారు. బుధవారం నల్లకుంట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిసి ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి అభినందన పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గౌతమ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై అమృత, సీనియర్ నాయకుడు వనం రమేష్, అంబర్ పేట నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్ రాజ్,



సీనియర్ నాయకుడు ఎం మధుసూదన్ యాదవ్, భువనగిరి సురేష్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ స్నాతకోత్సవంలో సుస్మితకు డాక్టరేట్ ప్రదానం..

నవతెలంగాణ-అంబర్‌పేట:

ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవాన్ని ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర్ రాజన్ సమక్షంలో అడబో సంస్థ సీఈఓ శాంతన్ నారాయన్ (యుఎస్ఏ) ఓయు వైస్ ఛాన్సలర్ డి.రవీందర్ పార్మాసిటికల్ సైన్సు అనే అంశంపై సమర్పించిన పరిశోధనకు గాను సుస్మితకు డాక్టరేట్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా జైస్వాల్ గార్డెన్ రిసిడెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ డాక్టరేట్ అందుకున్న సుస్మితను శాలువతో సన్మానించి అభినందించారు.





నవతెలంగాణ-ముషీరాబాద్

రాంనగర్ డివిజన్ బాకారం అంజనీపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ముక్కు పుడక వేలంపాట జరిగింది. ఈ వేలం పాటలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు పులి సందీప్ గౌడ్ పాల్గొని లక్ష ఒక రూపాయికి అమ్మవారి ముక్కు పుడకను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో మృణాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్లాకోమా నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుంది

- డాక్టర్ కె.హర్షిత, క్యాటరాక్ట్, గ్లకోమా సర్జన్, మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్, హైదరాబాద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

'గ్లాకోమా దీర్ఘకాలిక కంటి పరిస్థితి. ఇది నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుందని,. ఇది శాశ్వత దృష్టి నష్టానికి దారితీస్తుందని ఈ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. కానీ దాని కృత్రిమ స్వభావం తరచుగా అది అధునాతన దశకు చేరుకునే వరకు దాచి ఉంచుతుందని డాక్టర్ కె.హర్షిత, క్యాటరాక్ట్, క్లకోమా సర్జన్, మాక్సివిజన్ ఐ హాస్పిటల్, హైదరాబాద్ వారు తెలిపారు. గ్లాకోమా కోజులను, దాని నిర్వచనం, ప్రమాద కారకాల నుంచి రోగ నిర్ధారణ, చికిత్స వరకు తాము వెలుగులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

చికిత్స పద్ధతులు

గ్లాకోమా చికిత్స వివిధ ఎంపికలను కలిగి ఉంటుంది

1.లేజర్ థెరపీ : ఎంపిక చేసిన కేసులకు ఇది పరిగణించబడుతుంది.

2.కంటి చుక్కలు : సాధారణంగా, కంటి లోపలి ఒత్తిడిని నియంత్రించడానికి కంటి చుక్కలు సూచించబడతాయి. అవి సాధారణంగా జీవితకాలం పాటు అవసరం.

3.శస్త్రచికిత్స జోక్యం : అధునాతన సందర్భాల్లో, శస్త్రచికిత్స అవసరం కావచ్చు. ట్రాబెక్యూలెక్టమీ వంటి సాంప్రదాయిక శస్త్రచికిత్సలు, ప్రభావవంతంగా ఉన్నప్పటికీ, సమస్యలు, ఎక్కువ కాలం కోలుకునే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

4.కనిష్టంగా ఇన్వాసివ్ గ్లకోమా సర్జరీలు : అనేక ప్రయోజనాలను అందించే కొత్త, తక్కువ ఇన్వాసివ్ విధానం. ఈ విధానాల్లో సూక్ష్మ-బ్లేడ్‌లు లేదా సూక్ష్మ-డ్రెయినేజ్ పరికరాలు చిన్న కోతల ద్వారా కంటి లోపల



అమర్చబడి ఉంటాయి, అవి కుట్టులేనివి, సాపేక్షంగా నొప్పిలేకుండా ఉంటాయి. త్వరగా కోలుకునే సమయాన్ని కలిగి ఉంటాయి. కంటిశుక్లం శస్త్రచికిత్సతో కూడా కలపవచ్చు.

తెలంగాణలో నిరుద్యోగ రేటు అధికం



- 'యువతను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఇంటికి పంపేందుకు ఓటుతో సిద్ధం'
- ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని, తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువత అధికమయ్యారని, యువతను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఇంటికి పంపేందుకు ఓటుతో తెలంగాణ యావత్తు యువత సిద్ధంగా ఉన్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు తెలిపారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని రాజ్ బహదూర్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత లోపభూయిష్ట విధానాల కారణంగా ఉద్యోగాల కల్పనలో రాష్ట్రంలో నానాటికి దిగజారిపోయిందని వారు విమర్శించారు. గత తొమ్మిదేళ్ల కాలంలో నిరుద్యోగ రేటు పెరిగిందని, యువతకు ఉపాధి కల్పన కల్పించకుండా అన్ని విధాలుగా మోసం చేశారని ఎద్దేవా చేశారు. అన్ని రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలో నిరుద్యోగ రేటు అధికమని 36.2 శాతంగా ఉందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఉపాధి అవకాశాల్ని పెంచాల్సిన అవసరం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యపు పోకడలను అనుసరిస్తూ నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 52 శాతం మంది యువతకు ఉద్యోగాలు లేవని, కొత్త ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. 2014-23 గణాంకాలను పరిశీలించి చూస్తే ఉపాధి లేక మహిళలు, యువత ఎక్కువగా నష్టపోయారని, గత తొమ్మిదేళ్ల కాలంలో యువతలో సగటు నిరుద్యోగం రేటు 42.6 శాతం, ప్రస్తుతం యువతలో నిరుద్యోగం రేటు 34 శాతంగా ఉందన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా నిరుద్యోగ అభ్యర్థుల ఆశలకు గండి పడిందని, దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ తీరేనని వారు విమర్శించారు.అందుకే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించడానికి రాష్ట్ర యువత సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘాలు ఏకమై బీసీ అభ్యర్థులను గెలిపించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్



పార్టీలతో సంబంధం లేకుండా గెలిచే అవకాశం ఉన్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ బీసీ బహుజనులకు ప్రగతిశీలులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్నికల నేపథ్యంలో విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ కుల జన గణన చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ ప్రతిపాదిత మహిళా రిజర్వేషన్లలో బీసీ కోట దరఖాస్తు చేసిన వారందరికీ ఫీజు రియంబర్స్ విదేశీ విద్యా నిధి తమ తమ మేనిఫెస్టోలో పెట్టే పార్టీలకే ఓటులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కెసిఆర్ కుటుంబా అవినీతిపై నిర్భయంగా పోరాడే పార్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 80 నుంచి 60 శాతం ఉన్నామని చెప్పుకుంటున్న బీసీలు అని హేళన చేసిన ముఖ్యమంత్రి బీసీ ముఖ్యమంత్రి అవసరం లేదన్న కేటీఆర్ అహంకార పూరిత వైఖరులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బీసీ రాజ్య రిజర్వేషన్లను 34 శాతం నుంచి 18 శాతంకు కుదించారు నిర్లక్ష్యం చేసిన అంశం 10 ఏళ్ల బీసీలకు నిరుద్యోగులకు నిర్లక్ష్యం చేసిన అంశంపై బీసీలు సంఘటితశక్తిగా ఏర్పడి లక్షలాది కోట్ల అవినీతికి పడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది సెంటిమెంట్తో అధికారాన్ని తిరిగి పొందాలని ఆలోచనలో దొరలు తమ పాత అలవాట్లతో కత్తిగాట్లు భౌతికదాడులు వంటి డిజైన్ గేములు ఇంకా ఆడే అవకాశం ఉన్నాయని అవి చూపించి శ్రేణులను ఉసిగొలిపే అశాంతికి పాల్పడే అవకాశం పట్ల అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక సంఘటన గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జకిష్ట, అనంతయ్య నందగోపాల్ పగిళ్ల సతీష్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవ తెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ పార్టీలో అభివృధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు భారీగా చేరుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని బొలక్ పూర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో పార్టీలో చేరికయ్యారు. వారిని పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఠా జై సింహ నాయకులు యూసుఫ్, హంజా, సయ్యద్ పాషా, హాజీ భాయ్, అశ్ఫాక్, రఫ్, ముస్తఫా , అబువా కర్, ఎస్కే షకీల్, మహమ్మద్ అలీనజీరుద్దీన్, హషం, మహమ్మద్‌సజో, తదితరులు పాల్గొన్నారు.

ఓపిఓలకు శిక్షణ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓపిఓలకు బుధవారం గోషామహల్ నియోజక వర్గంలోని కోఠి ఉమెన్స్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎంలపై ఎనిమిది వందల మందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి విక్టర్, వీఆర్ఓలు నాంపల్లి మండల తాసిల్దార్ ప్రేమ్ కుమార్, జిహెచ్ఎంసి యూసి డిపిఓ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో 119 నియోజకవర్గ స్థానాల్లో మరాఠా పార్టీ పోటీ

రాష్ట్రీయ మరాఠా పార్టీ జాతీయ అధ్యక్షులు అంకుష్ శివాజీరావ్ పాటిల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో తొలిసారిగా పోటీ చేస్తున్నామని రాష్ట్రీయ మరాఠా పార్టీ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు అంకుష్ శివాజీరావ్ పాటిల్ మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గం నుంచి శివాజీరావ్ బెల్కోని, గోషామహల్ నుంచి నందకుమార్ తాంబేలే పోటి చేస్తారని, ఈ నెల 8న మొత్తం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. మరాఠాలు కొన్ని నియోజక వర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటమిలను నిర్ణయించే స్థాయిలో ఉన్నారని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఉచితంగా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందిస్తామని, రాష్ట్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎకనామిక్ పాత్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, విద్యావంతులైన నిరుద్యోగ యువతకు రూ.5 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలైన నీరు, రోడ్లు, విద్యుత్ వంటి తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నవజాత శిశువుల సంక్షేమానికి భరోసా ఇచ్చేలా ఆస్పత్రిలు, వైద్య సౌకర్యాలు కల్పిస్తామని, వారికి 18 సంవత్సరాలు వచ్చే నాటికి రూ.5 లక్షలు వచ్చేలా బ్యాంకుల్లో డబ్బులు జమ చేస్తామని, మరాఠీ మాట్లాడే వారి కోసం ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సూర్యకాంత్ సయాద్రి మహారాజ్, అమర్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉంది

- దుబాయ్‌లో జరిగిన వెటరన్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన గంధం క్వీని విక్టోరియా..

నవతెలంగాణ-అంబర్‌పేట:



దుబాయ్‌లో గత నెల 27 నుంచి 30వరకు జరిగిన అంతర్జాతీయ వెటరన్ స్విమ్మింగ్ పోటీల్లో అంబర్‌పేట బర్కత్ పురకు చెందిన భారత స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా (40) మరోసారి ప్రతిభ చాటారు. హామర్ స్పోర్ట్స్ నిర్వహించిన వెటరన్ స్పోర్ట్స్, గేమ్స్ - ఓపెన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భారత స్విమ్మర్ క్వీన్ విక్టోరియా ఓపెన్ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని దేశానికి నాలుగు 4 పతకాలను గెలుచుకుంది. 50మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ పోటీలో-బంగారు పతకం, 100మీటర్స్ ఫ్రీస్టైల్‌లో -వెండి పతకం, 50, 100మీటర్స్ బ్రీత్‌స్ట్రోక్‌లో -కాంస్య పతకం సాధించింది. ఈ ఛాంపియన్ షిప్‌లో 12 దేశాల నుంచి మొత్తం 252 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న వివిధ ఈవెంట్‌లలో భారత్‌కు క్రమం తప్పకుండా పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందని క్వీని విక్టోరియా ఒక ప్రకటనలో తెలిపారు. నేడు గురువారం ఉదయం 4గంటలకు హైదరాబాద్‌కు వస్తున్నట్లు ఈమె తెలిపారు.

'ఖాళీ ఉద్యోగాల భర్తీని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలి'

- తెలంగాణ జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ-జేఏసీ) చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద ప్రజలు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ సిబ్బంది డిమాండ్లను అమలు చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు తమ, తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలని ఆయన కోరారు. 2014 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. అవి నీతి, అక్రమాలకు నిలయమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, ఖాళీగా ఉన్న రెండు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయడం వంటి డిమాండ్లను ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందు పరచాలని ఆయన డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

ఉత్తమ సేవలకు అవార్డులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తూ, పేదలకు సేవలందిస్తున్న ఉత్తమ సేవకులు, నాయకులు పలువురు అవార్డులు అందుకున్నారు. వరల్డ్ రిఫార్మేషన్ డే సందర్భంగా డాక్టర్ మార్టిన్ లూథర్ కాన్సెప్ట్ అవార్డ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బిషప్ లు, పాస్టర్లు, క్రైస్తవ నాయకులు, మేధావులకు వారి వారి రంగాల్లో అందించిన విశిష్ట సేవలకు గానూ ఈ అవార్డులను బహుకరించారు. రెవరెండ్ ప్రశాంత్ బెంజిమిన్ డాక్టర్ మార్టిన్ లూథర్ చేసిన పోరాటాన్ని, ఆయన జీవితాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐబీటీ డైరెక్టర్ బి.జాన్, హైకోర్టు న్యాయవాది గ్లోరీ ఆనంద, రెవరెండ్ బొల్లం జయరాజ్, సీ.ఏ.డానియేల్, బిషప్ సామ్యేల్, నాగళ్ల ఇశ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నామినేషన్లు షురూ

- 15 నియోజకవర్గాల్లో నామినేషన్లను స్వీకరించే అధికారుల ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఆర్ఓలు నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్లు స్వీకరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. నామినేషన్లు ఎక్కడ సమర్పించాలో ఆయా కార్యాలయ వివరాలను బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వివరించారు.

1. ముషీరాబాద్ నియోజకవర్గానికి జీహెచ్ఎంసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న లక్ష్మినారాయణ (95501 47479)ను ఆర్.ఓ గా నియమించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని ముషీరాబాద్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. ముషీరాబాద్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న వెంకటలక్ష్మి (94408 15881) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

2. మలక్ పేట్ నియోజకవర్గానికి హైదరాబాద్ కలెక్టరేట్ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న వెంకట ఉపేందర్ రెడ్డి (9951865584) ను ఆర్.ఓగా నియమించారు. నల్గొండ క్రాస్ రోడ్‌లోని మలక్ పేట్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. సైదాబాద్ తహశీల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ (9440815883) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

3. అంబర్‌పేట్ నియోజకవర్గానికి హైదరాబాద్ కలెక్టరేట్ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న అపర్ణ (9618877044) ను ఆర్.ఓ గా నియమించారు. అంబర్ పేట్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. అంబర్ పేట్ తహశీల్దార్ గా పనిచేస్తున్న బిక్షపతి (9440815871) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

4. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా పని చేస్తున్న వెంకటేష్ దొత్రె (7842452571) ను ఆర్.ఓ గా నియమించారు. ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. షేక్ పేట్ తహశీల్దార్ గా పనిచేస్తున్న అనితారెడ్డి ని ఏ.ఆర్.ఓ గా నియమించారు.

5. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ ఆర్.డి.ఓ గా పనిచేస్తున్న టి.రవి (9440815891) ను ఆర్.ఓ గా నియమించారు. జూబ్లీహిల్స్‌లోని షేక్ పేట్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. ఖైరతాబాద్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ నయీమ్ ఉద్దీన్ (9440815879) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

6. సనత్ నగర్ నియోజకవర్గానికి హెచ్.ఎం.డి.ఏ ఎస్టేట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బి.కిషన్ రావు (7337055563) ను ఆర్.ఓ గా నియమించారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం మూడవ అంతస్తులో మారేడ్ పల్లి సిటీ సివిల్ కోర్టు కాంప్లెక్స్ లో నామినేషన్లను స్వీకరిస్తారు.. బేగంపేట్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న శంకర్ (9154295263) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

7. నాంపల్లి నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న లావణ్య (9440815892) ను ఆర్.ఓ గా నియమించారు. ఆసీఫ్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. ఆసీఫ్ నగర్ తహశీల్దార్ గా పనిచేస్తున్న ఎస్.జ్యోతి (9440815873) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

8. కార్వాన్ నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కొమురయ్య (9440815892/ 9182926955) ను ఆర్.ఓ గా నియమించారు. లంగర్ హౌస్‌లోని గోల్కొండ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. గోల్కొండ తహశీల్దార్ గా పనిచేస్తున్న అహల్య (9985199770) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

9. గోషామహల్ నియోజకవర్గానికి హెచ్.ఎం.డి.ఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న వి.విక్టర్ (9866679319) ను ఆర్.ఓ గా నియమించారు. అబిడ్స్ జిహెచ్ఎంసి పార్కింగ్ కాంప్లెక్స్ నాలుగో అంతస్తులో నామినేషన్లను స్వీకరిస్తారు. నాంపల్లి తహశీల్దార్ గా పనిచేస్తున్న ఎం.ప్రేమ్ కుమార్ (9440815882) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

10. చార్మినార్ నియోజకవర్గానికి చార్మినార్ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న టి.వెంకన్న (9618249933) ను ఆర్.ఓగా నియమించారు. మొఘల్ పుర జిహెచ్ఎంసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ మొదటి అంతస్తులో నామినేషన్లను స్వీకరిస్తారు.. చార్మినార్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న నిహారిక (9440815876)ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

11. చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి హైదరాబాద్ ఆర్.డి.ఓ గా పనిచేస్తున్న ఎం.సూర్యప్రకాశ్ (9440815890)ను ఆర్.ఓ గా నియమించారు. ఇంజన్ బౌలి ఫలక్ నూమా పోలీస్ స్టేషన్ పక్కన చాంద్రాయణ గుట్ట తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. బండ్లగూడ మండలం తహశీల్దార్ గా పనిచేస్తున్న జయమ్మ (9550815875)ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

12. యాకత్‌పుర నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న ఇ.వెంకటచారి (9948168481) ను ఆర్.ఓ గా నియమించారు. చంపాపేట్ తహశీల్దార్ కార్యాలయం, సైదాబాద్ నామినేషన్లను స్వీకరిస్తారు.. హైదరాబాద్ ఆర్.డి.ఓ గా పనిచేస్తున్న కష్ణ కుమార్ (9440815854) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

13.బహదూర్ పుర నియోజకవర్గానికి హైదరాబాద్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న దశరథ్ సింగ్ (9948168481) ను ఆర్.ఓ గా నియమించారు. బహదూర్ పుర తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. బహదూర్ పుర తహశీల్దార్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ గౌడ్ (9440815874) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

14. సికింద్రాబాద్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ డిప్యూటీ కలెక్టర్ ఎస్టేట్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఎస్.ఎల్లారెడ్డి (9989229215) ను ఆర్.ఓ గా నియమించారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, సిటీ సివిల్ కోర్టు ఎస్టేట్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. సికింద్రాబాద్ తహశీల్దార్ గా పనిచేస్తున్న పాండు నాయక్ (9440815884)ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

15. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీ.ఈ.ఓ మధుకర్ నాయక్ 7288066777) ను ఆర్.ఓ గా నియమించారు. సికింద్రాబాద్ ఎస్.పి రోడ్ కోర్టు హౌస్ కాంపౌండ్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం లో నామినేషన్లను స్వీకరిస్తారు. తార్నాకలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.ఎస్.పి గా పనిచేస్తున్న వసంత కుమార్ (9381806137) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.



పజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారు

అది బీఆర్ఎస్‌తోనే సాధ్యం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుం టున్నారని, అది బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధ వారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద రాంగో పాల్ పేట డివిజన్ నల్లగుట్ట ఎఫ్ లైన్ కు చెందిన సందీప్, నవీన్, లలిత్, రాజేందర్‌ల నాయకత్వంలో 10 మంది యువకులు బీజేపీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లోకి చేరికల పరంపర కొనసాగుతూనే ఉందని అన్నారు. విద్యా వంతులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువత ఇలా ప్రతీ ఒక్కరి చూపు బీఆర్ఎస్ పార్టీ వైపేనని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గడిచిన 10 సంవత్సరాలలో అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపినట్టు చెప్పారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాంగోపాల్ పేట డివిజన్ అద్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు అభిషేక్ తదితరులు ఉన్నారు.



మానవత్వానికి మేలుకొలుపు కృష్ణ శాస్త్రి

నవతెలంగాణ-కల్చరల్

మానవత్వానికు మేలుకొలుపు దేవులపల్లి కృష్ణ శాస్త్రి సాహిత్యం అని వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు అన్నారు.శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా గాన సభ నిర్వహణలో విఖ్యాత భావ కవి దేవులపల్లి కృష్ణ శాస్త్రి 127 వ జయంతి సభ జరిగిం ది. అధ్యక్షత వహించిన వంశీ రామ రాజు మాట్లాడుతూ చివరి రోజుల్లో కృష్ణ శాస్త్రి గళం మూగ పోయినా ఆయన కవితా ధార మూగ పోలేదని అన్నారు. కృష్ణ శాస్త్రి కి కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ ఇవ్వటం తెలుగు కవికి తొలిసారి దక్కిన గౌరవం అన్నారు. ఆయనకు వంశీ నిర్వహణ లో విఖ్య తులు రాయప్రోలు సుబ్బారావు, డాక్టర్ సీ.నారాయణ రెడ్డి అతిధులుగా ఘన సత్కారం చేసిన విషయం గుర్తు చేసుకున్నారు. వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయం లో కృష్ణ శాస్త్రి పేరిట వంశీ స్వర్ణ పతకం ఏర్పాటు చేసి ప్రతి ఏటా తెలుగు లో ఉత్తమ విద్యార్థి కి అందజేస్తున్న సంగతి తెలిపారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ నిడమర్తి నిర్మలాదేవి మాట్లాడుతూ భావ కవిత్వ సార్వబౌముడు కృష్ణ శాస్త్రి అనీ సులువైన పదాలతో గాఢమైన భావాన్ని చెప్ప గల నేర్పు కల వారని వివరించారు. అడుగు అడుగున గుడి వుంది, అందరిలో గుడి వుంది, ఆ గుడి లో దీపం వుంది ,అదియే దైవం అన్న పాటలో దైవం ఎక్కడో బైట లేదని ప్రతి వారిలో వున్నారని ఆయన నమ్మిన బ్రహ్మ సమాజం సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని తెలిపారు. మరొక సాహితీవేత్త డాక్టర్ కామేశ్వర రావు మాట్లాడుతూ కృష్ణ శాస్త్రి కి పాట అంటే ప్రాణం అన్నారు. కమ్యునిజం సారాన్ని జీర్ణించుకోన్న శ్రీ శ్రీ సైతం కృష్ణ శాస్త్రి ప్రభావం నుంచి బైట పడడానికి పదేండ్లు పట్టిందని అన్న విషయం గుర్తు చేశారు.అమృతఆనంద్ దేవులపల్లి లలిత గీతాలు హృద్యంగా ఆలపించారు

ప్రజల తీర్పుతో గెలుపు సాధ్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బంజారాహిల్స్

సమిష్టిగా పోరాడుదాం గెలుపు కోసం కట్టుబడి ఉందమాని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం బంజారా హిల్స్ డివిజన్ పరిధిలోని సుమారు 54 బూతు కమిటీ సభ్యులతో ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో మేయర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చలు జరిపారు.

బంజారా హిల్స్ డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అలాగే రాష్ట్ర సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్‌తో కలిసి ఉద్యమించిన నాయకులు జలలోద్దిన్,నసీరోద్దీన్, ఖైరతాబాద్ బీఆర్ఎస్ నాయకులు ఉద్యమకారులు మన్నె గోవర్ధన్ రెడ్డి అనుచరులు సత్యనారాయణ ముదిరాజ్‌లు పార్టీవీడి కాంగ్రెస్‌లో చేరారని చర్చల్లో మరో ఉద్యమ నాయకుడు ప్రశ్నించడం చర్చలో కొంతసేపు వారిమధ్య వాదోపవాదాలకూ దారితీసాయి. అనంతరం దానం కలగజేసుకుని ఎన్ని అడ్డంకులు సమస్యలు ఎదురైనా ప్రభుత్వం ఏర్పాటు అయితే మరిన్ని సంక్షేమ పథకాలు చేపడతామని వివరిస్తూ మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలనూ అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ నాయకుల వద్ద తాకట్టుపెట్టే పరిస్థితి వద్దని సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే ఢిల్లీ చుట్టూ తిరిగి పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.స్థానికంగా ఉండే మన నాయకులను ఎన్నుకొని అభివృద్ధిలో ప్రస్తుతం ఉన్నట్టే దేశంలో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే పాలన కొరకు ప్రజలు ఏం చేయాలో అర్థమయ్యే విధంగా వివరిస్తే చాలని తెలిపారు.

ఎన్నికల సమయంలో పార్టీలు మారడం సహజం ఒకరిపై ఒకరు నిందలు వేసుకోకుండా అందరూ



కలిసికట్టుగా ఏకతాటిపై ఉండి ఖైరతాబాద్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించి నట్టే సీఎం కేసీఆర్ నాయకత్వానికి పనిచేస్తున్న మనమందరం హ్యాట్రిక్ సీఎం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు..

అంతకు ముందు జూబ్లీహిల్స్ లోని ఆయన కార్యాలయంలో వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మనీ కవిత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గెలుపు కొరకు పూర్తి మద్దతు అందిస్తానని తెలిపారు.

సంచలనం కోసమే దుబ్బాక అభ్యర్థిపై దాడి

- ఎంపీపై హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్ట్
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఎన్.శ్వేత
- ప్రత్యేక బృందాలతో కొనసాగుతున్న కేసు విచారణ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సంచలనమైన సంఘటన చేయడం ద్వారా తనపై అందరి దృష్టి పడాలనే హత్యాయత్నానికి పాల్పడినట్టు దుబ్బాక అభ్యర్థి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితుడు రాజు చెప్పినట్టు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలోని సూరంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన ఘటం రాజు(40) కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడని తెలిపారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ కేసును అన్ని కోణాల్లో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని, ప్రత్యక్ష, పరోక్ష సాక్షులను విచారించి.. సాంకేతిక నైపుణ్యంతో ఆధారాలు సేకరించామన్నారు. నిందితుడు ఘటం రాజు విలేకరి అని చెప్పుకుంటూ ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ జల్సాలు చేసే వాడన్నారు. అతనిపై ఎక్కడా కేసు నమోదు కాలేదన్నారు. ఈ క్రమంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని చంపాలనే ఉద్దేశంతోనే దుబ్బాక మార్కెట్‌లో కత్తి కొనుగోలు చేసి హత్యకు యత్నించినట్టు తెలిపారు. హత్యకు యత్నించిన ప్రదేశంలో నిందితుడిని అక్కడున్న ప్రజలు కొట్టి గాయపరిచారని తెలిపారు. రాజును అదుపులోకి తీసుకొని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించామన్నారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసిన అనంతరం నిందితుడు రాజును తొగుట సీఐ కమలాకర్ బుధవారం అదుపులోకి తీసుకొని విచారించగా.. సంచలనమైన సంఘటన చేయడం ద్వారా తనపై అందరి దృష్టి పడాలనే హత్యాయత్న చేశానని నేరాన్ని ఒప్పుకున్నట్టు సీపీ తెలిపారు. నిందితుడు నేరం చేయడానికి గల ఇతర కారణాలు ఉన్నాయా.. నిందితుడికి ఈ నేరం చేసేందుకు ఎవరైనా సహకరించారా.. ఎవరైనా ప్రోత్సహించారా.. అన్న కోణాల్లోనూ విచారణ కొనసాగుతుందని సీపీ శ్వేత తెలిపారు.

మాన్యావర్ బ్రాండ్ అంబాసీడర్‌గా రామ్ చరణ్



న్యూఢిల్లీ : ప్రముఖ ప్రీమియం వస్త్ర ఉత్పత్తుల బ్రాండ్ మాన్యావర్ తన నూతన బ్రాండ్ అంబాసీడర్‌గా నటుడు రామ్ చరణ్‌ను నియమించుకుంది. ఇది పెళ్లిళ్ళు, పండుగల సీజన్‌లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు దోహదం చేయనుందని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

ఐశ్వర్యారాయ్ బచ్చన్ ఐఎండీబీలోఅత్యధిక రేటింగ్ పొందిన చిత్రాలు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఐశ్వర్యారాయ్ బచ్చన్ 1997లో మణిరత్నం దర్శకత్వంవహించిన ఇరువర్ చిత్రంతోతన నట ప్రస్థానాన్ని ప్రారంభించింది, అక్కడఆమె మోహన్ లాల్ మరియు ప్రకాష్ రాజ్ లతోకలిసి నటించింది. కొన్నేళ్ళుగాజోధా అక్బర్, గురు, ది మిస్ట్రెస్ ఆఫ్ స్పైసెస్వంటి చిత్రాల్లోఆమె నటనకుప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కూడా లభించాయి. ఇటీవలపొన్నియిన్ సెల్వన్: 2 అనే పౌరాణికచిత్రంలో విక్రమ్, కార్తీలతో కలిసినటించింది ఐశ్వర్య.

1. ఇరువర్– 8.4, 2. గురు – 7.7 , 3. రెయిన్కోట్ – 7.7, 4. పొన్నియిన్ సెల్వన్: మొదటి భాగం – 7.6 , 5. కందుకొండయన్ కందుకొండయన్– 7.6 , 6. దేవదాస్ – 7.5 , 7. జోధా అక్బర్– 7.5 , 8. గుజారిష్ – 7.4 , 9. ఖాకీ – 7.4 ,10. హమ్ దిల్ దే చుకే సనమ్ – 7.4

హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వెళ్తున్న మంత్రి కేటీఆర్ వాహనం తనిఖీ



నవతెలంగాణ - తూప్రాన్ రూరల్ / మనోహరాబాద్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బుధవారం మంత్రి కేటీఆర్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో చెక్‌పోస్ట్‌లో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి కామారెడ్డి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాహనాన్ని పోలీసులు, ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. కేటీఆర్ తన వాహన తనిఖీకి పూర్తిగా సహకరించారని పోలీసులు తెలిపారు. తనిఖీ అనంతరం కేటీఆర్ కామారెడ్డి బయలుదేరారు.

ఫ్లిప్ కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవం

నవతెలంగాణ : ఫ్లిప్ కార్డ్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవ్ అక్టోబర్ 25 నుండి నవంబర్ 12 వరకూ మొత్తం 26 స్టోర్లో ఫ్లిప్ కార్డ్ హెూల్ సేల్ యాప్ లో అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లో ఉన్న సంస్థ కార్యాల యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బోలో ఫైదే కి బోలి అనే ట్యాగ్ లైన్ తమ ట్యాగ్ లైను అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్లో అతిపెద్ద డీల్లను అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, గృహ, వంటగది ఉపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించింది. పండుగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారీ ఫ్లాష్ డీల్లు ప్లాన్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో బ్రాండ్లు సభ్యులకు 2 కిలోల చక్కెర, అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్, మొబైల్ ఫోన్లు, బంగారం, వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను అవకాశం ఉంటుందన్నారు. ఆన్లైన్ ఛానెల్లో పండుగ స్పెషల్ డీల్స్, ఫ్లాష్ డీల్స్, పాకెట్ ఫ్రెండ్లీ డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, మరిన్నింటి వంటి ఆకర్షణీయమైన ఆఫర్ల ద్వారా వివిధ ప్రయోజనాలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఆపాలి

భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలి

- ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలని, పాలస్తీనాలో శాంతిని నెలకొల్పాలని, భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలని సీఐటియూ జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ వద్ద సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, టీఎస్‌టీయూసీ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘాలు తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనాకు మద్దతుగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనా భూభాగం మీద, ప్రజల మీద ఇజ్రాయిల్ తీవ్రమైన దాడులు చేస్తున్నదన్నారు.

ఎక్కడ చూసినా శవాల గుట్టలు, పసిపిల్లల ఆర్తనాదాలతో గాజా ప్రాంతమంతా రోదనగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 75 ఏండ్లుగా పాలస్తీనా భూభాగాన్ని అక్రమించుకుంటూ ఈ యుద్ధం ద్వారా ప్రపంచ పటం నుంచి పాలస్తీనా ఉనికి లేకుండా చేయాలని, పాలస్తీనా ప్రజలందరిని శరణార్థులుగా మార్చేసి అ భూబాగాన్ని అక్రమించాలని, ఒక సామ్రాజ్యవాద అధిపత్య కుట్రతో యుద్ధం కొనసాగుతున్నదన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ మాట్లాడుతూ.. అమెరికా ఒక్కటే ఇజ్రాయిల్‌కు అండగా నిలబడిందన్నారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం గత సంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఇది మన దేశానికి ప్రమాదకరమని, ప్రపంచ శాంతికి నష్టం కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా ఇజ్రాయిల్‌లోని గాజా ప్రాంతాన్ని వదిలిపెట్టాలని, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అంగీకరించాలని కోరారు.

కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, టీఎస్‌టీ యూసీ అధ్యక్షులు యంకె బోస్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, సీఐటీయూ నాయకులు వంగూరి రాములు, బి మధు, కూరపాటి రమేష్, శ్రీకాంత్, ఈశ్వర్ రావు, వెంకటేష్, కుమార్, మహేందర్, మూడ్ శోభన్ (తెలంగాణ రైతు సంఘం), అరుణజ్యోతి, అశాలత, విమల(ఐద్వా), యం ధర్మానాయక్ (గిరిజన సంఘం) కోట రమేష్, జావెద్ (డివైఎఫ్ఐ), టి. నాగరాజు, అశోక్ రెడ్డి, లెనిన్ (ఎస్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు చెక్‌పెట్టేలా..!

- సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన ఈసీ
- ఈ యాప్‌తో ఫోటో, ఆడియో, వీడియో ఆధారంగా ఫిర్యాదు
- వెంటనే పరిశీలించనున్న ఈసీ.. గోప్యంగా ఫిర్యాదుదారుల వివరాలు
- గూగుల్ ప్లే స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్ డౌన్‌లోడ్..

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో జరగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెట్టేందుకు ఎలక్షన్ కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రాష్ట్రంలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఈ యాప్‌ను ఉపయోగించింది. అప్పట్లో ఈ యాప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీ-విజిల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఫోటోలు, ఆడియో, వీడియోల ఆధారంగా నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారెవరైనా ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. మీ పేరు, జిల్లా, పిన్‌కోడ్ వంటి వివరాలు ఎంటర్ చేయమంటుంది. అనంతరం ఫొటో, ఆడియో, వీడియో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. లైవ్ లొకేషన్ ఆన్ చేసి అక్కడి పరిస్థితుల ఆధారంగా ఆప్షన్ ఎంపిక చేసుకుని ప్రొసీడ్ కొడితే నేరుగా సంబంధిత అధికారులకు విషయం చేరిపోతుంది. సీ-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతారు.

వంద నిమిషాల్లోనే..

ఎక్కడైతే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా మద్యం, డబ్బు, ఇతర సామాగ్రి పంపిణీ చేస్తూ.. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తారో దానికి సంబంధించిన ఫొటో, ఆడియో, వీడియో గానీ తీసి.. దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇందులో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎలక్షన్ కమిషన్ వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు ఉపక్రమిస్తుంది. సీ-విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఈసీ రహస్యంగా ఉంచుతుంది. అంతేగాక బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారనే అంశాన్ని కూడా ఫిర్యాదుదారులకు చేరవేస్తారు. కాబట్టి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే జీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుచేయాలి. ఇది సురక్షితమైనదని, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదని అధికారులు చెబుతున్నారు. ఇంగ్లీష్‌లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చు. గ్రేటర్‌లోని ప్రజలు సీ-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ యాప్ ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. సీ విజిల్ యాప్‌ను ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకునేలా, ప్రలోభాలపై ఫిర్యాదుచేసేలా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరిస్తున్నారు.

వికలాంగుల కోసం.. సాక్ష్యం యాప్

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వికలాంగుల కోసం సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేశారు. ఈ యాప్ ద్వారా వివిధ రకాలైన సేవలు పొందుటకు అవకాశం కల్పించారు. ఈ యాప్ ద్వారా వికలాంగులకు కొత్త ఓటర్ నమోదు, ఓటర్ బదిలీ, తప్పుల సవరణ, తీసివేత, ఆధార్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. అలాగే వీల్ చైర్ కోసం అభ్యర్థన పెట్టుకోవచ్చు. వికలాంగులను ఓటర్ కేంద్రం వరకు తీసుకెళ్లి.. తిరిగి పంపుటకు అభ్యర్థనతో పాటు సహాయకులకు అభ్యర్థన చేసుకునే వీలుంది. ఎలక్ట్రోల్ రోల్ నందు పేరుని గుర్తించడం, పోలింగ్ కేంద్రం ఎక్కడ అనేది తెలుసుకోవడం మొదలైన సేవలు ఈ యాప్ ద్వారా అందిస్తారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటితో పాటు మరో నాలుగు యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది.

చంద్రబాబుకు ఘనస్వాగతం

టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

- మాజీ సీఎంను పరీక్షించిన ఏఐజీ డాక్టర్ల బృందం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబుకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన బాబు, బుధవారం తెల్లవారుఝామున ఉండవల్లి నివాసానికి వెళ్లారు. అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయం చేరి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయానికి భారీగా ఆపార్టీ శ్రేణులు, అభిమానాలు, ఐటీ ఉద్యోగులు జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు నివాసం వరకు ర్యాలీగా వెళ్లారు. కోర్టు షరుతుల నేపథ్యంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడకుండానే కారులో నుంచి ప్రజలకు నమస్కరించి ముందుకుసాగారు. వందలాది అభిమానులు, కార్లు, బైక్‌లపై చంద్రబాబు కాన్వాయ్‌ను అనుసరిస్తూ బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వచ్చారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఐజీ డాక్టర్ల బృందం చంద్రబాబు నివాసానికి వెళ్లి అతనిని కలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం పది గంటలకు చంద్రబాబు ఏఐజీ ఆస్పత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్యపరీక్షలు చేయనున్నారు. 52 రోజులపాటు రాజమండ్రి జైలులో ఉన్న ఆయన మంగళవారం విడుదలైన సంగతి తెలిసిందే. అలాగే ఏఐజీ ఆస్పత్రిలో పరీక్షలు, ఇతరాలు అయిన తర్వాత సాయంత్రం ఇంటికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం మరుసటి రోజు శుక్రవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి చంద్రబాబుకు వైద్యపరీక్షలు చేసే అవకాశముంది. రెండోరోజు కూడా బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచుకున్నారు. ఫ్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని బాబుకు జేజేలు పలికారు. ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర నాయకులు ఇందులో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం

కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారు : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం సీఎం కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరును ఎండబెట్టిందని, అప్పులున్న రైతుల ఇంటి తలుపులు పీక్కొని వచ్చిందని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రూ.72,815 కోట్ల రైతులకు జమ చేసిన ప్రపంచంలోనే ఏకైక ప్రభుత్వమని తెలిపారు. రైతు బీమా ద్వారా 1,11,320 మంది రైతు కుటుంబాలకు రూ.5,566 కోట్ల బీమా పరిహారం అందేలా చేసినట్టు తెలిపారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా తెలంగాణ తరహా పథకాలు లేవని తెలిపారు. ధాన్యం సేకరణలో, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంలో, రుణమాఫీ, నకిలీ, కల్తీ విత్తనాలను అరికట్టడంలో దేశానికే ఆదర్శంగా నిలిచామని చెప్పారు.

అభ్యాసనా సామర్థ్యాలు పెంచేలా గుణాత్మక విద్యను బోధించాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారథి

నవతెలంగాణ-ఆర్మూర్



అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించేలా గుణాత్మక విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. తన తల్లిదండ్రులు చిట్ల ప్రమీల - జీవన్ రాజ్ పేరిట నెలకొల్పిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్వీయ పర్యవేక్షణలో బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని పెర్కిట్‌లో విద్యా స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. మండలం పరిధిలోని 21 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు, ఆంగ్ల మాధ్యమంలో గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు బోధించే 140 మంది ఉపాధ్యాయులకు బోధనా సామర్థ్యాల పెంపుపై స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎస్.సి.ఈ.ఆర్.టీ) నిపుణులతో ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. తాము బోధించే సబ్జెక్టులను ఇంగ్లీషు భాషలో విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో, వారి సామర్థ్యాలను పెంపొందించేలా ఎలా బోధించాలి అనే అంశాలపై హైదరాబాద్ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్లు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ, మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నప్పటికీ విద్యార్థుల్లో ప్రస్తుత పోటీ ప్రపంచ స్థాయికి తగినట్టుగా ప్రతిభ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గుణాత్మక విద్యా బోధనా, అభ్యాసనా సామర్థ్యాల పెంపుతో పరిస్థితిలో మార్పు వస్తుందని, కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన అనేక సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయని గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గుణాత్మక విద్య పాఠశాల స్థాయిలో సాధించాలంటే ఆయా విషయాల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలు ఖచ్చితంగా తరగతి గది ద్వారా మాత్రమే సాధించవలసి ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో 90 శాతానికి పైగా మార్కులు సాధిస్తున్న అనేక మంది విద్యార్థులు పై చదువులకు సంబంధించిన ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో మాత్రం ప్రవేశ అర్హత పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఏటా సుమారు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తుండగా, వారిలో అతికష్టంగా లక్ష మందికి మాత్రమే కొలువులు లభిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పేద, దిగువ, మధ్య తరగతికి చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యా బోధన జరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బట్టీ పట్టే విధానం దూరమై, ప్రాథమిక స్థాయి నుండే అభ్యాసన ఫలితాలు, సామర్థ్యాల పెంపు దిశగా కృషి జరగాలన్నారు. ఎస్.సి.ఈ.ఆర్.టీ ఈ దిశగా ప్రయత్నాలు చేస్తుండటం ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. తాను చదువుకున్న ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల గురించి, ఇక్కడి విద్యార్థుల బాగోగుల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పడే తపన అనన్య సామాన్యమైనది కొనియాడారు. తీరిక లేని కీలకమైన విధుల్లో కొనసాగుతున్నప్పటికీ విద్యా స్ఫూర్తి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డీఈఓ దుర్గాప్రసాద్, డీఐఈఓ రఘురాజ్, డీపీఓ జయసుధ, ఎస్‌సీఈఆర్‌టీ రిసోర్స్ పర్సన్లు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రాజేందర్ కుమార్, ట్రస్ట్ కార్యదర్శి ఎస్.నర్సింలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలకు 20 టికెట్లు మాత్రమే ఇచ్చి న్యాయమెలా చేస్తారు?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ 20 మంది బీసీలకు టిక్కెట్లిస్తే 40 మంది రెడ్లకు ఇచ్చిందనీ, అలాంటి పార్టీతో బీసీలకు న్యాయమెలా దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వి.హనుమంతరావు సొంత నియోజకవర్గంలో ముగ్గురు బీసీలు టికెట్లడిగితే ఇవ్వకుండా ఖైరతాబాద్ నుంచి రోహిన్ రెడ్డిని తెచ్చి నిలబెట్టారని విమర్శించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, ఎర్ర శేఖర్, ఆదిలాబాద్ సుజాత, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్ లాంటి అనేక మంది బీసీ నేతలకు టికెట్స్ ఎగ్గొట్టి రెడ్డిలకు అమ్ముకున్నారని ఆరోపించారు. సర్వేలు చేస్తున్నామనీ, ఆ సర్వేల్లో గెలిచిన వారికే టికెట్లు ఇస్తామనీ, పారాచూట్లకు టికెట్లు లేవని స్పష్టం చేసి, 40 టికెట్లను అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో నియంత పాలన నడుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్‌తో బీసీలకు న్యాయం జరగడమనేది ఒక కల అని ఎద్దేవా చేశారు.

కార్ కేర్ స్టూడియో ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్: వినియోగదారులకు చేరువలో టర్టిల్ వాక్స్ కార్ కేర్ ఇండియా వెంకటేశ్వర వేక్స్ మైకార్తో జత కట్టినట్లు వాకా కార్ కేర్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పురవంగర సాజన్ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. టర్టిల్ వేక్స్ ఇంక్ అవార్డు గెలుచుకున్న చికాగోకు చెందిన కార్ కేర్ సంస్థ శ్రీవెంకటేశ్వరావుతో వాక్స్ మైకార్ భాగస్వామ్యం అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళంలో మరో కో బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోను వీరనషెడ్, పెద్దపాడురోడ్ 26 లో అల్ట్రా ఆధునిక ట్యూట్లీ వ్యాక్స్ డిటైలింగ్ టెక్నాలజీ తో అందుబాటులో ఉందన్నారు. నిపుణులు అర్హత కలిగిన శిక్షణ పొందిన సేవా సిబ్బందితో ట్యూట్లి వ్యాక్స్ కార్ కేర్ స్టూడియో ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. కార్ టిటైలింగ్ సర్వీస్లు, ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణిని అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రీమియం నాణ్యత గల కారు డిటైలింగ్ సర్వీస్ను అందించాలని లక్ష్యంగా పెట్టుకన్నట్లు తెలిపారు. దేశంలో టైర్ టూ టైర్ త్రీ పట్టణాలలో కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ 6వ ఎడిషన్

నవతెలంగాణ-హైదరాబాద్ : ఢిల్లీలో విజయవంతంగా నిర్వహించిన తర్వాత, జపాన్ ఫౌండేషన్ ప్రముఖ సంస్థలు, ప్రభావశీలుల సమ క్షంలో వార్షిక జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇండియా ఆరవ ఎడిషను హైదరాబాద్, చెన్నైలకు తీసుకువస్తుంది. నాలుగు నెలల పాటు జరిగే ఈ టూరింగ్ ఫెస్టివల్ అక్టోబర్ 2023, జనవరి 2024 మధ్య 7 భారతీయ నగరాల్లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో జపాన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ కోజీ సాటో మాట్లాడుతూ, 2017లో ప్రారంభమైన జేఎఫ్ఎఫ్ ఇప్పుడు దాని ఆరవ ఎడిషన్లో ప్రవేశించటంతో పాటుగా భారతదేశ ప్రజల కోసం వార్షిక ఈవెంట్గా మారినందుకు సతాము సంతోషిస్తున్నామ న్నారు. పివిఆర్ ఐనాక్స్ లిమిటెడ్ కో-సీఈఓ గౌతమ్ దత్తా మాట్లాడుతూ... ఇప్పుడు పివిఆర్ ఐనాక్స్ విలీన సంస్థగా, భారతదేశంలో అతిపెద్ద ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ గా, వార్షిక జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ 6వ ఎడిషన్ ను నిర్వహించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. జపాన్ ఫౌండేషన్, పివిఆర్ 2017 నుండి సుదీర్ఘ అనుబంధాన్ని పంచుకున్నాయన్నారు. అప్పటి నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదన్నారు. తాము జపాన్ ఫౌండేషన్ నుండి చలన చిత్రోత్సవాల ఈ కొత్త ట్రెండ్ నుండి ప్రేరణ పొందామన్నారు.

కాంగ్రెస్ హయాంలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గతంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ గుర్తు చేశారు. ఆ సమయంలో లక్షల మంది మైనార్టీ విద్యార్థులు చదువుకున్నారని చెప్పారు. తెలంగాణలో 936 మంది, ఏపీలో 400 మంది విద్యార్థులకు ఎంబీబీఎస్ చదువుతున్నారని చెప్పారు. దేశంలో 400 మంది మైనార్టీ డాక్టర్స్ వస్తే ఉమ్మడి ఏపీ నుంచి 1500 మంది డాక్టర్స్ చదివారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ అధికార ప్రతినిధి షమా అహ్మద్, పార్టీ నేతలు జఫ్ఫార్ జవీద్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, నిజాముద్దీన్ తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు హామీ ఏమైందని బీఆర్ఎస్ సర్కారును ప్రశ్నించారు. 'ఇస్లామిక కల్చరల్ సెంటర్స్, మైనార్టీలకు ఇండ్లు' ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు 55 ఇంజనీరింగ్ కళాశాలు ఏర్పాటు చేస్తే, ఇప్పుడు ఆరు మాత్రమే ఉన్నాయన్నారు. త్వరలో మైనార్టీ,బీసీ డిక్లరేషన్స్ రాహుల్, ప్రియాంక గాంధీ విడుదల చేస్తారని తెలిపారు. రూ. 5000 కోట్లతో మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. తాను ఎక్కడ పోటీ చేయాలనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

విక్స్‌ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్ విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశానికి ఖిచ్ ఖిచ్ రహిత స్వరాన్ని అందించాలనే తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్, భారతదేశంలోని బధిరుల సంస్థలకు విద్య, అవగాహన, సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ-ఇండియా సైనింగ్ హ్యాండ్స్తో కలిసి హ్యాష్ విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈసందర్భంగా పీ అండ్ జీ ఇండియా పర్సనల్ హెల్త్ కేర్ కేటగిరీ లీడర్ సాహిల్ సేథి మాట్లాడుతూ... యువరాజ్ సింగ్ సహకారంతో తమ విక్స్ ఖోల్ ఇండియా బోల్ గీతం, ఖిచ్ ఖిచ్ రహిత స్వరంతో బిగ్గరగా, ఉల్లాసంగా ఉండేందుకు లక్షలాది మందిని ప్రేరేపించడం, ఈ క్రికెట్ సీజన్ లో తమ జట్టుకు మద్దతునివ్వడం వంటి జోష్ అందించే లక్ష్యాన్ని పెట్టుకుందన్నారు. దేశంలో 6.3 కోట్ల మంది వినికిడి లోపం ఉన్న క్రికెట్ అభిమానుల కోసం ఇండియా సైనింగ్ హ్యాండ్స్తో కలిసి భారతీయ సంకేత భాషలో రూపొందించిన ఈ గీతం ప్రత్యేక వెర్షన్ ను విడుదల చేస్తున్నందుఉ స తాము సంతోషిస్తున్నామన్నారు. సైనింగ్ హ్యాండ్స్ ఇండియా వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ అలోక్ కేజ్రివాల్ మాట్లాడుతూ... వినికిడి లోపం ఉన్న సముదాయానికి చెందిన వ్యక్తులు ఇతరులలాగే అసాధారణమైన ప్రతిభను కలిగి ఉన్నారని గుర్తించడం చాలా కీలకమన్నారు. అయినప్పటికీ, శారీరక పరిమితుల కారణంగా, వారు తరచుగా తమను, తమ స్వరాలను సమాజంలోని ప్రత్యేక సందర్భాలలో వెల్లడించకుండా, దాచి పెట్టుకుంటారన్నారు. విక్స్ అనేది మనలో చాలా మందికి ఇంటి బ్రాండ్, ఈ క్రికెట్ సీజన్లో వినికిడి లోపం ఉన్నవారు కూడా ఉత్సాహంగా పాల్గొనేందుకు వీలుగా భారతీయ సంకేత భాషలో ఈసరదా గీతాన్ని రూపొందించేందుకు విక్స్ కాఫ్ డ్రాప్స్ను సంప్రదించినందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు.

24 గంటల రిపేర్ టర్న్ ఎరౌండ్ టైమ్ ప్రకటించిన ఒప్పో ఇండియా

నవతెలంగాణ-హైదరాబాద్ : ఒప్పో ఇండియా తన సర్వీస్ సెంటర్ 3.0తో విక్రయానంతర సేవను విప్లవాత్మకంగా మార్చింది. ఇది పికప్, డ్రాప్ సేవతో 25,000 పిన్ కోడ్లను కవర్ చేస్తూ, భారతదేశం వ్యాప్తంగా తన పరిధిని విస్తరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సాఫ్ట్వేర్ సమస్యలు, స్క్రీన్, బ్యాటరీ రీప్లేస్మెంట్, స్పీకర్ డ్యామేజ్, టచ్స్క్రీన్ పనిచేయకపోవడం వంటి అన్ని స్మార్ట్ఫోన్ రిపేర్లలో 80శాతం శీఘ్ర 24 గంటల టర్న్ ఎరౌండ్ టైమ్ కు హామీ ఇచ్చేందుకు ఫైన్-ట్యూన్ చేయబడిన ప్రాసెస్ సామర్థ్యాలను కూడా బ్రాండ్ కలిగి ఉంది. ఈసందర్భంగా ఒప్పో ఇండియా సీఎంఓ దమ్యంత్ సింగ్ ఖనోరియా మాట్లాడుతూ... తాము చేసే ప్రతి పనిలో వినియోగదారులు ప్రధానంగా ఉంటారన్నారు. తమ స్మార్ట్ఫోన్ రిపేర్ పిక్-అప్, డ్రాప్ సేవను 25,000 పిన్ కోడ్లకు విస్తరించడం, దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉండే వినియోగదారులకు సేవలను అందించడంలో ఒప్పో అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. తాము తమ వినియోగదారులు ఎక్కడ ఉన్నా వారి సౌలభ్యం, సంతృప్తిని పునర్నిర్వచిస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి ఒప్పో అనుభవాన్ని సులభంగా అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు.